# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

28.10.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 126 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana










## డిజిటల్ అరెస్టులపై సుప్రీం సీరియస్

- రాష్ట్ర ప్రభుత్వాలు, సీబీఐకి నోటీసులు
- కేసుల దర్యాప్తు వివరాలు ఇవ్వాలని ఆదేశాలు
- ప్రణాళిక రూపొందించాలని సీబీఐకి ఆదేశం

04

దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్టులు ఘటనలపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. విపరీతంగా పెరుగుతున్న డిజిటల్ అరెస్టుల ఘటనలపై న్యాయ స్థానం సీరియస్ అయింది. ఈ కేసుల్లో దర్యాప్తు సరిగ్గా జరగకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## డిజిటల్ అరెస్ట్లపై అవగాహన కల్పించాలి



- అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి
- ఐపీఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ముర్ము

04

# రైతులకు ఎలాంటి నష్టం జరగొద్దు

ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగాలి

### మొంథా తుపాను నేపథ్యంలో అధికారులకు సీఎం ఆదేశాలు



**హైదరాబాద్, అక్టోబర్27:** మొంథా తుపానుతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉం దని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ధాన్యం, పత్తి, మొక్క జొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులకు నష్టం జరగకుండా, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సోమవారం సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా

మిగతా 2 లో

## పథకాలపై నివేదిక ఇవ్వండి



## తుపాన్ ప్రభావంపై ప్రభుత్వం అలర్ట్

మంత్రి ఉత్తమ్ సమీక్ష



2

## హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

## పంటల కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలి

కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి



2

ప్రైస్ సపోర్టు స్కీమ్ కింద పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.




# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

4

దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు.



## చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

- దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు
- త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం
- నగర పోలీస్ కమిషనర్ వెల్లడి

02

## బాలికల బాత్‌రూంలో కెమెరాలు

- ప్రభుత్వ పాఠశాలలో కెమెరా అమర్చిన అటెండర్
- గంగాధర మండలం పాఠశాలలో ఘటన
- మధురానగర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు ధర్నా
- ఘటనపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్






కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికల వాష్‌రూమ్‌లో అటెండర్ యాకూబ్ పాషా గోప్యంగా కెమెరా అమర్చి వీడియోలు చిత్రీకరించినట్లు బాలికలు గుర్తించారు.

02

## మహిళా అధికారులకు వేధింపులు



- వేధింపు మంత్రులను తొలగించండి
- అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుడం ఏమిటి
- కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ బండి

మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వా ర్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు.

వివరాలు 3వ పేజీలో

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

- బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
- ఆటో డ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్

03



## మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

- బీజేపీ స్కూళ్లో శిక్షణ పొందిన రేవంత్
- బీఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..
2 కరీంనగర్ మంగళవారం 28 అక్టోబర్ 2025



# ప్రభుత్వ పాఠశాల బాత్‌రూంలో కెమెరా

## బాలికల బాత్‌రూంలో కెమెరా అమర్చిన అటెండర్

## ఘటనపై మండిపడ్డ కేంద్ర మంత్రి బండి సంజయ్

**గంగాధర, అక్టోబర్27:** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికల వాష్‌రూమ్‌లో అటెండర్ యాకూబ్ పాషా గోప్యంగా కెమెరా అమర్చి వీడియోలు చిత్రీకరించినట్లు బాలికలు గుర్తించారు. వాష్‌రూమ్‌లో కెమెరా అనుమానాస్పదంగా మెరుస్తుడడంతో గమనించిన కొందరు బాలికలు, తమ తల్లిదండ్రులకు చెప్పారు. పాఠశాలహెడ్మాస్టర్ పై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం వెలుగులోకి రావడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంగాధర ఎస్ఐ వంశీ కృష్ణ, సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి, వాష్ రూమ్ నుంచి కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. "కొంతమంది పిల్లలు అటెండర్ వలన ఇబ్బంది పడుతున్నారని చెప్తున్నారు. పిల్లలు ఆ ఇబ్బందికి సంబంధించిన నివేదికను తయారు చేసుకున్నారు. ఆ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు ఇస్తారు. ఆ రిపోర్ట్ ప్రకారం ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుంటారు." అని గంగాధర ఎంఈఓ ప్రభాకర్ రావు తెలిపారు. పాఠశాలలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, స్నేహిత, సఖీ టీమ్ ద్వారా ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న అమ్మాయిలందరికీ కౌన్సెలింగ్ ఇస్తున్నారని చెప్పారు. ఏదైనా ఇబ్బంది పడితే చెప్పడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని, జిల్లా కలెక్టర్ వీటిని ఆర్గనైజ్ చేస్తున్నారని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సఖీ కేంద్రం వారు కూడా తమ నివేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు సమర్పిస్తారు. ఉన్నతాధికారులు చెప్పిన విధంగా తాము నడుచుకుంటామని తెలిపారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల అటెండర్ యాకూబ్ పాషా, విద్యార్థినుల ఫొటోలు తీసి అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నాడని ఆరోపిస్తూ బీజేపీ శ్రేణులు మధురానగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించాయి. నిందితుడిని, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గంటసేపు రోడ్డుపై బైఠాయించారు. దీంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.

### ఏసీపీతో మాట్లాడిన బండి సంజయ్

పాఠశాల అటెండర్ యాకుబ్ భాష నిర్వాకంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. టాయిలెట్లలో కెమెరాలు పెట్టి లైంగిక వేధింపులకు పాల్పడ్డ వైనంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండర్ వేధింపులు భరించలేక తల్లిదండ్రులకు విద్యార్థులకు చెప్పి బోరున విలపించారన్నారు. దీనిపై కరీంనగర్ రూరల్ ఏసీపీతో బండి సంజయ్ మాట్లాడారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితుడి వద్దనున్న వీడియోలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఆందోళనలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

## దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు • త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం



### నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 27:** మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీపీఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టును సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# అధికారిక గృహాల మరమ్మత్తులు

**హైదరాబాద్, అక్టోబర్ 27:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల మరమ్మతుల ఖర్చుల పరిమితులు పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారుల గృహాల రిపేర్ ఖర్చులకు కొత్త సీలింగ్ లిమిట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతుల కోసం రూ.20 లక్షల వరకు ఖర్చుకు అనుమతినిచ్చింది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల గృహాలకు రూ.12 లక్షల వరకు సీలింగ్ పరిమితిని పెంచింది. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సోమవారం సడలించింది. పెరిగిన కూలీ, మెటీరియల్ ఖర్చుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్/బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులపై ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త లిమిట్ల అమలు వెంటనే చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

# రైతులకు ఎలాంటి నష్టం జరగొద్దు



మొదటి పేజీ తరువాయి

ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రంలో సోమవారం పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

### పథకాలపై నివేదిక ఇవ్వండి..

ప్రజా ప్రభుత్వం వచ్చి డిసెంబర్ నాటికి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా.. ఈ కాలంలో వివిధ శాఖల పరిధిలో అమలు చేసిన పథకాలు, మేనిఫెస్టోలో పెట్టి ఇంకా అమలు కాని స్కీములపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఆలస్యమవుతున్న హామీల జాబితాను కూడా తయారు చేయాలని చెప్పారు. అంతేకాకుండా, ఆ పెండింగ్‌లో ఉన్న హామీలను భవిష్యత్తులో అమలు చేయాలంటే ప్రభుత్వ ఖజానాపై పడే అదనపు ఆర్థిక భారం ఎంత? వాటిని అమలు చేస్తే అయ్యే మొత్తం ఖర్చు ఎంత? ఆ ఖర్చు కోసం ప్రస్తుతానికి అందుబాటులో నిధులు ఏ మేరకు ఉన్నాయి? నిధుల కొరత ఉంటే.. ప్రత్యామ్నాయంగా నిధులను ఎలా సమకూర్చుకోవాలి అనే దానిపై ఆర్థిక శాఖతో కలిసి ఒక పటిష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం రెండేండ్ల పాలన పూర్తి చేసుకుంటున్న తరుణంలో.. క్షేత్రస్థాయిలో సంక్షేమ ఫలాల పంపిణీ తీరును సమీక్షించడంతో పాటు, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సమగ్ర నివేదికను ఆధారం చేసుకోవాలని సీఎం భావిస్తున్నట్లు సెక్రటేరియెట్ వర్గాలు చెప్తున్నాయి.

# తుపాన్ ప్రభావంపై ప్రభుత్వం అలర్ట్..

## మంత్రి ఉత్తమ్ కీలక సమీక్ష..

**హైదరాబాద్, అక్టోబర్27:** మొంథా తుఫాన్ ప్రభావంపై తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సీఎం ఆదేశాల మేరకు సచివాలయంలో కీలక సమీక్షా సమావేశంనిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంపై తుఫాన్ ప్రభావం ఏ మేరకు ఉంటుందనే విషయం గురించి చర్చించారు. అలాగే తుఫాన్ ప్రభావం కారణంగా ధాన్యం కొనుగోళ్లకు ఆటంకం లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. టార్పాలిన్‌లను వినియోగించి ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్వ్యాప్తంగా 8,342 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. వీటిల్లో ఇప్పటికే 4,428 కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. మిగిలినవి త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 22, 433 మంది రైతుల నుంచి 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ దాదాపు రూ. 431.09 కోట్లు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రక్రియలో ఎవరిపైనైనా అవినీతి ఆరోపణలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు నష్టం జరిగితే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.




# పంటల కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలి

## కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు27:** కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రైస్ సపోర్ట్ స్కీమ్ ఎంద పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెసర, మినుము పంటలను వందశాతం వరకు, సోయాబీన్‌ను 50శాతం వరకు ఎంఎస్పీ కింద కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు మంత్రి తుమ్మల. మొక్కజొన్న, జొన్న పంటలను కూడా ప్రైస్ సపోర్ట్ స్కీమ్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.

### ధాన్యంపై కీలక ఆదేశాలు..

మరోవైపు... ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు. రోడ్లు, కొనుగోలు కేంద్రాల వద్ద నేలపై ధాన్యం ఉంచవద్దని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుకు, జిన్నింగ్ మిల్లులకు తీసుకురావడానికి ముందు పత్తిలో తేమశాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. 12 శాతం మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని చెప్పుకొచ్చారు. మార్కెట్ యార్డు, జిన్నింగ్ మిల్లులకు రాకముందే తేమ శాతం చెక్ చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తేమశాతం ఎక్కువ ఉన్నా పత్తి పంట కొనాలని కేంద్ర ప్రభుత్వంపై తాము ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆదివారం లేఖ రాశామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పత్తి రైతులకు గరిష్ట మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు పత్తి రైతులు తేమ శాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు



# హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

## దశాబ్దాల సమస్యకు వెంటనే పరిష్కారం

## హైడ్రాకు వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం

**హైదరాబాద్, అక్టోబర్ 27:** దశాబ్దాల నాటి సమస్యలకు గంటల్లో, రోజుల్లో పరిష్కారం చూపు తోందంటూ పలువురు తమ పనితీరును ప్రశంసిస్తున్నారని హైడ్రా స్పష్టం చేసింది. కబ్జాలు జరుగుతుంటే నగర ప్రజలు చూస్తూ ఊరుకోవడంలేదని.. నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారని తెలిపింది. సోమవారం ప్రజావాణికి 52 ఫిర్యాదులందాయని పేర్కొంది. త్వరితగతిన పరిష్కారం లభిస్తున్నందువల్లే ఫిర్యాదులు చేస్తున్నారని వివరించింది. చాలామంది బాహాటంగా ఫిర్యాదు చేస్తున్నారని.. మరి కొంతమంది తమ వివరాలు బయటపెట్టవద్దని అధికారులకు సూచిస్తున్నారని తెలిపింది. కూకట్‌పల్లిలోని హస్మత్‌పేట గ్రామంలో ప్రభుత్వానికి చెందాల్సిన 10 ఎకరాలు కబ్జా చేసేస్తున్నారంటూ తమకు ఫిర్యాదు అందిందని హైడ్రా స్పష్టం చేసింది. తూములు మూసేసి, అలుగులు ఎత్తు పెంచడంతో చెరువు పై భాగంలో ఉన్న భూములు, లే ఔట్‌లు నీట మునగుతున్నాయని కొంతమంది కంప్లైట్ చేసినట్లు తెలిపింది. మరికొంత మంది చెరువుల్లో మట్టి పోసి ఎకరాలకొద్దీ కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు వివరించింది. ఈ ఫిర్యాదులను కమిషనర్ రంగనాథ్ నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కార బాధ్యతలను అప్పజెప్పారని తెలియజేసింది. శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామం పరిధిలోని సరసింహకుంట తూములు మూసేసి.. అలుగు ఎత్తు పెంచడం వల్ల ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ నీరు నిలిచి తమ పంట పొలాలు మునిగిపోయాయని ఆ గ్రామ ప్రజలు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండలంలోని బీరంగూడలో ఉన్న శాంబుని కుంట కబ్జాలకు గురి అవుతోందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సాగర్‌రోడ్డులో ఉన్న యశోదనగర్ కాలనీలో శివారు ఇంటి స్థలాల వారు రోడ్డును కలిపేసుకుని దారి లేకుండా చేస్తున్నారని యశోదనగర్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో పరికి చెరువులో సుమారు 12 ఎకరాల మేర రాత్రికి రాత్రి మట్టిపోసి నింపుతున్నారని.. నంబరు ప్లేటు లేని వాహనాలను వినియోగిస్తున్నారని అక్కడి నిర్వాసితులు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువులోకూడా మట్టిపోసి.. భవన నిర్మాణాలు చేపడుతున్నారని.. అడ్డుకున్న తమపై దాడి చేయడమే కాకుండా.. స్థానిక పోలీసు స్టేషన్లో కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు కంప్లైంట్ చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని బాలానగర్ మండలం, హస్మత్‌పేట్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఓల్డ్ బోయిన్‌పల్లి నివాసులు హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు.



## తెలంగాణలో రాగల 4 రోజులు

# భారీ వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్ 27:** తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.



నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

మంగళవారం 28 అక్టోబర్ 2025 కరీంనగర్




# మహిళా అధికారులకు వేధింపులు

- వేధింపు మంత్రులను తొలగించండి
- అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుడం ఏమిటి
- కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ బండి




**కరీంనగర్, అక్టోబర్ 27:** మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్ని ÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి




- బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
- ఆటో డ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 27:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ.24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేశేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

- బీజేపీ స్కూల్లో శిక్షణ పొందిన రేవంత్
- బీఆర్‌ఎస్ హయాంలోనే వారికి మేలు
- కొన్ని పొరపాట్లు చేసినా.. మేలు చేశాం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 27:** మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మైనార్టీలను మోసం చేసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం 4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ మైనార్టీ నేతల సమావేశంలో ఆయన రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్‌ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.




# చర్చిల్లో బీఆర్‌ఎస్ ప్రచారం

## నిబంధనల ఉల్లఘంనలతో మోసం

## ఆధారాలతో ఇసికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబర్ 27:** బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణెష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్‌ఎస్‌పై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టిలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్‌ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్‌ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్‌ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్‌పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.

# కవితకు సమాధానం చెప్పు

## పదేళ్లు దండుపాళ్యం బ్యాచ్ లాగా దోచారు

## మరోమారు హరీష్ రావుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి



**హైదరాబాద్, అక్టోబర్ 27:** కవిత చేసిన ఆరోపణలకు ముందు హరీష్‌రావు సమాధానం చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. మీ కుటుంబంలో గొడవలు పెట్టుకుని.. మంత్రివర్గాన్ని విమర్శించడమేంటని మండిపడ్డారు. మేమే రాజులం.. మేమే మంత్రులం అన్నట్లుగా పరిపాలన చేశారు. పదేళ్లు పాలించిన హరీశ్‌రావు.. రాష్ట్ర కేబినెట్‌లో పంపకాల గురించి మాట్లాడుకున్నారంటూ మాట్లాడతారా? నోటికి ఎంత వస్తే అంత మాట్లాడేస్తారా? అబద్ధాలు పదిసార్లు చెప్పి నిజం అని నమ్మించే పనిలో హరీశ్‌రావు ఉన్నారని అంటూ మంత్రి ధ్వజమెత్తారు. కేబినెట్ మంత్రులపై చేసిన వ్యాఖ్యలకు హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. 'దండుపాళ్యం అని మమ్మల్ని అంటున్నావు.. పదేళ్లు మీరు స్టువర్టుపురం దొంగల్లా పంచుకున్నారా?, పదేళ్లు మీ కేబినెట్‌లో అసలు మాట్లాడే అవకాశమే లేదు కదా..? ఐతే మీరు.. మీ బామ్మర్ది? మీ మామే కదా? మాట్లాడింది. కనీసం హోంమంత్రిని కూడా ప్రజా భవన్‌కు రానియని చరిత్ర మీది. సామాన్య కార్యకర్తలే ప్రస్తుతం మంత్రులుగా ఉన్నారు. దళితులు.. బలహీన వర్గాల బిడ్డలం కేబినెట్‌లో ఉన్నాం. బడుగు.. బలహీన వర్గాలు అంటే నీకు ఎందుకు అంత చిన్నచూపు. కేబినెట్ మీద విషం కక్కినావు. హరీశ్‌రావు నామినేషన్ వేసే సిద్దిపేట వేంకటేశ్వర స్వామి ఆలయంకి రమ్మంటే తోక ముడిచాడు. హరీశ్‌రావు? అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వస్తా అని.. ఇప్పటి మేము కాదు.. మా కొప్పుల ఈశ్వర్ వస్తాడు అంటున్నారు. తోక ముడిచావు హరీశ్‌రావు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో మాట్లాడటం మానుకో అంటూ మంత్రి లక్ష్మణ్ హితవు పలికారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లింపులు ఏవీ

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు



**హైదరాబాద్, అక్టోబర్ 27:** పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్, పింఛన్ ఇవ్వడం లేదని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. . రెండేళ్ల నుంచి బెనిఫిట్స్ రావడం లేదని ముఖ్యమంత్రికి లేఖ రాశానని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చిందన్నారు. రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని అమ్మలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోంది. సాధారణ వ్యక్తికే కాదు.. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. రౌడీ షీటర్లపై కేసులు ఎత్తివేస్తుంది. వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుంది. మజ్లీస్‌తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను దెబ్బతీస్తోంది' అని రామచందర్‌రావు ఆరోపించారు.

## సంపాదకీయం



# తీరు మార్చుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎలుకతోలు తెచ్చి ఎన్నేళ్లు ఉతికినా...నలుపునలుపేగాని తెలుపు గాదయా అని సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. కెసిఆర్‌పై అసహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం..కుటుంబ పాలనా పెత్తనం వంటివన్నీ సహించలేక బిఆర్ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి సంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కారణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచనల నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చు కున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామపంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పిసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోచింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన ర ఆహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడనట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగ్రెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

- త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో నిర్వహణ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ పక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002–2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్–2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ పక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవువుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

# డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

### ప్రణాళిక రూపొందించాలని సీబీఐకి ఆదేశం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** డిజిటల్ అరెస్టులపై సీబీఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది.

# డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

### అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి ● ఐపీఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.



# సుప్రీంకోర్టు తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

### కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సీజేఐ గవాయ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక పక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

# ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యత

### తీవ్రమైన వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు

### ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 27:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణెశిశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించ వచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0–100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఒఖిఎ 100–200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 300–400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 400–500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ–కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్–పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.





నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 28 అక్టోబర్ 2025 కరీంనగర్





# 'నిధుల పంచాయితీ'

## కోరుట్ల-మెట్‌పల్లి మున్సిపాలిటీలకు రూ.37.40 కోట్లు మంజూరు


**కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య 'సోషల్ మీడియా' వేదికన 'క్రెడిట్ వార్'**

- ముఖ్యమంత్రి మంజూరు చేశారని కాంగ్రెస్ 'పాలాభిషేకం'
- ఎమ్మెల్యే సంజయ్ అసెంబ్లీలో మాట్లాడినందునే నిధులు వచ్చాయని బీఆర్ఎస్
- లేదులేదు ఎంపీ అరవింద్ దయతోనే కేంద్రం నిధులిచ్చిందని అంటున్న కమలనాథులు
- రెండు రోజులుగా కోరుట్ల నియోజకవర్గంలో 'వింత ప్రచారం'

కోరుట్ల నియోజకవర్గంలో అనూహ్యంగా మూడు రాజకీయ పార్టీల నడుమ 'నిధుల పంచాయితీ' మొదలైంది.! కోరుట్ల-మెట్‌పల్లి మున్సిపాలిటీలకు.. ఒక్కోదానికి రూ.18.70 కోట్లు చొప్పున కేంద్ర ప్రభుత్వ పథకమైన 'అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్-'యూఐడీఎఫ్' పథకం కింద రూ.37.40 కోట్లు మంజూరయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ పురపాలక సెక్రటరీ శ్రీదేవి ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడే 'కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ' పార్టీల మధ్య కొత్త రకమైన 'క్రెడిట్ వార్' షురువైంది.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)






### ఎంపీ అరవింద్ దయతోనే కేంద్రం నిధులిచ్చింది

'పిల్లిపోరు-పిల్లిపోరు.. కోతి తీర్చిందని'.. కాంగ్రెస్ పార్టీ నాయకులు.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు 'సోషల్‌మీడియా' వేదికగా పోటాపోటీగా ప్రచారం చేసుకుంటున్న వైనం 'బీజేపీ' నాయకులకు మండినట్టుంది.! ఇంకేం వారు కూడా ఇదే 'సోషల్ మీడియా' వేదికనెక్కి 'ఆ నిధులూ.. 'మా ఎంపీ అరవింద్ సాబ్ దయతో కేంద్రం మంజూరు చేసిందని, ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీ అరవింద్ కృషి వల్లనే 'కోరుట్ల-మెట్ పల్లి' మున్సిపాలిటీలకు నిధులు మంజూరు అయినట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం చేస్తూ స్టేటస్‌లు వైరల్ చేసుకోవడం మొదలెట్టారు. ఈ మూడు పార్టీల నేతలు పోటాపోటీగా 'ఆ-నిధుల'ను మేం తెచ్చామని, మేమే తెప్పించామని' 'టగ్ ఆఫ్ వార్'గా ప్రచారం చేసుకుంటున్న వైనం కోరుట్ల నియోజకవర్గంలో 'హాట్ టాపిక్'గా చర్చించుకుంటున్నారు.

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

కోరుట్ల నియోజకవర్గంలోని 'కోరుట్ల-మెట్‌పల్లి' మున్సిపాలిటీలకు రూ.37.40 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్ చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం 'మీడియా'కు ఫోన్ చేసి వివరించారు. పురపాలక రాష్ట్ర సంచాలకులు శ్రీదేవి జారీ చేసిన ఉత్తర్వుల కాపీని కూడా ఆయన మీడియాకు 'వాట్సాప్' ద్వారా పంపించారు. పలుమార్లు రేవంత్ రెడ్డిని కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల - మెట్ పల్లి మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించాలని, ఇందుకు నిధులు కేటాయించాలని చేసిన విజ్ఞప్తుల మేరకు ఈ నిధులను మంజూరు చేశారని జువ్వాడి పేర్కొన్నారు. అనంతరం ఆయనకు సంబంధించిన నాయకులు 'సోషల్‌మీడియా' వేదికగా వైరల్ కూడా చేసుకున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలకు రూ.37.40 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్‌మహేష్ గౌడ్ తోపాటు జువ్వాడి బ్రదర్స్ కు కూడా 'క్షీరాభిషేకం' చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.



### అసెంబ్లీలో మాట్లాడినంకనే..




ఇదిలా ఉంచితే.! రెండు మున్సిపాలిటీలకు మంజూరైన రూ.37.40 కోట్ల నిధులను తమ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కృషే కారణమని బీఆర్ఎస్ నాయకులు 'సోషల్‌మీడియా' వేదికనెక్కారు. ఎమ్మెల్యే సంజయ్ అసెంబ్లీలో మాట్లాడుతున్న ఓ వీడియోను షేర్ చేసి వారూ 'వాట్సాప్ గ్రూపు'ల్లో ప్రచారం చేసుకోవడం మొదలుపెట్టారు. ఈ నిధులు తేవడం విషయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్-కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుల మధ్య 'క్రెడిట్ పోటీ' క్రియేటైంది.!




### 'నిజానికీ'..

రాష్ట్రంలో ప్రస్తుతం 'ప్రత్యేకాధికారుల' పాలన నడుస్తోంది. మున్సిపల్ లకు కూడా 'ప్రజాప్రతినిధులు' లేరు. పట్టణ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు.. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని 'ప్రత్యేకాధికారులు' నివేదికను సిద్ధం చేస్తారు. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే వారు పరిశీలించి 'అత్యవసరం' కింద అవసరమైన నిధులను మంజూరు చేస్తారు. ఈ నేపథ్యంలో కేంద్ర నిధులకు.. రాష్ట్ర నిధులను కొంత జోడించి అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశిస్తారు. ఇందులో భాగంగానే ఈ రెండు మున్సిపాలిటీలకు చెరో రూ.18.70 కోట్లను కేటాయించారు.



### 15 కోట్లు కేంద్ర నిధులు

రూ.3.70 కోట్లు రాష్ట్ర నిధులు అని పేర్కొంటూ మున్సిపల్ సంచాలకులు శ్రీదేవి ఉత్తర్వుల కాపీలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే, నియోజకవర్గాలకు నిధులు కావాలని స్థానిక ఎమ్మెల్యే సంజయ్ తనవంతు బాధ్యతగా అసెంబ్లీలో మాట్లాడి ఉండవచ్చు.. మా పార్టీనే రాష్ట్రంలో అధికారంలో ఉంది గనుక తానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెప్పి మంజూరుకు కృషి చేసి ఉండవచ్చు.. ఇక ప్రతీ పథకానికి దేశంలోని ప్రతీ రాష్ట్రం కేంద్రం వాటా తప్పనిసరిగా ఉంటుంది కాబట్టి.. ఆ నిధుల్లో వాటా ఎంపీ అరవింద్ కూ 'క్రెడిట్' ఉంటుంది. ఇందులో తప్పులేదు.! కానీ, ఎవరు కృషి వల్లనైతేనేమీ? 'కోరుట్ల-మెట్‌పల్లి' మున్సిపాలిటీలకు రూ.37.40 కోట్ల నిధులైతే మంజూరు అయ్యాయి. వీటిని 'దుర్వినియోగ' పర్చకుండా 'సద్వినియోగం' చేసి పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తే అంతే చాలన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ రణరంగంలో ఇవన్నీ మామూలే.!

# పోలీస్ కుటుంబాలకు కారుణ్య ఉద్యోగాలు

**నియామక పత్రాలు అందజేసిన సీపీ గౌష్‌ఆలం**

**నేటి సాక్షి, కరీంనగర్:** పోలీస్‌డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తూ మరణించినందున వారి కుటుంబాలను ఆదుకునేందుకు 'కారుణ్య నియామకం పథకం' కింద నలుగురు అభ్యర్థులకు సోమవారం సీపీ గౌష్‌ఆలం నియామక పత్రాలు అందజేశారు. జూనియర్ అసిస్టెంట్లుగా వీ అఖిల, ఎం అరుణ్ కుమాం, ఎం రిషి కుమార్, మహమ్మద్ సకీబ్ ఉద్దీన్ నియామక పత్రాలు అందుకున్నారు. వీరికి సీపీ వారికి అభినందనలు తెలిపారు. నూతనంగా విధుల్లో చేరబోతున్న వీరందరూ చిత్తశుద్ధితో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట అడిషనల్ డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు.



# పోలీస్ అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



## సిరిసిల్ల అదనపు ఎస్పీ చంద్రయ్య

**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం పట్టణ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే పోలీస్ శాఖ, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. సైకిల్ ర్యాలీలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, ఆర్ఐలు మధుకర్, రమేశ్, యాదగిరి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# పనుల్లో వేగం పెంచండి

## రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్



**నేటి సాక్షి, వేములవాడ:** వీటీఏడీఏ ఆధర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్‌అండ్‌బీ అధికారులు ఇన్‌చార్జి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరాలను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇన్‌చార్జి కలెక్టర్ కు వివరించారు. ఆమె వెంట ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్‌అండ్‌బీ ఈఈ నరసింహా చారి, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.



### గుడి చెరువు బండ్ సందర్శన

వీటీఏడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న వేములవాడ గుడి చెరువు బండ్ ను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బండ్ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభించారు అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. సందర్శనలో పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ సీసీ కెమెరాల చోరీ

## కోరుట్లలో చిల్లర దొంగలేనా? 'ప్లానింగ్ దొంగలా?

- ఇంతకూ ఆ సీసీ కెమెరాలో రికార్డైన వారెవరు.?
- పోలీసుల మౌనం వెనుక కారణమేంటో.?



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య) :** కోరుట్లలో ఇటీవల విచిత్రమైన దొంగతనాలు జరుగుతున్నాయి. దొంగలను పట్టుకునేందుకు ఇంటి యజమానులు.. దుకాణ యజమానులు.. బ్యాంకులు.. ఇతరత్రా ఖరీదైన చోట సీసీ కెమెరాలను అమర్చుకుంటున్నారు. అదేంటో.? ఆ దొంగలను పట్టుకోవడం అనేది కాసేపు పక్కనబెడితే.. ఆ వచ్చిన 'దొంగలెవరో'.. ఏకంగా సీసీ కెమెరాలనే ఎత్తుకుపోతున్నారు.! ఇందులో గమ్మత్తైన ముచ్చటేందంటే.! ఒకరికే చెందిన సీసీ కెమెరాలను రెండు సార్లు చోరీకి గురవడం విశేషం. ఇప్పుడీ విచిత్రమైన చోరీ ముచ్చట కోరుట్లలో 'హాట్ టాపిక్'గా చర్చించుకుంటున్నారు.




### అది కూడా 'ఆర్డీఓ' కార్యాలయం పక్కనే.!

ఈ దొంగలెవరో.? అక్కడే అమర్చిన సీసీ కెమెరాలను ఎందుకు దొంగిలిస్తున్నారో.? తెలీట్లేదు గనీ కేవలం రెండు నెలల వ్యవధిలో రెండుసార్లు చోరీ కావడం సోషల్ మీడియాలో తెగవైరలవుతోంది. అది కూడా 'ఆర్డీఓ' కార్యాలయం పక్కనే ఉన్నా చోరీ కావడం అనేది ఆలోచించదగ్గ ముచ్చటే అంటున్నారు. పోలీసులు కూడా 'విచారణ'ను ఎందుచేతనో 'ఆపరేషన్ తాబేలు' పద్ధతిని అవలంబిస్తున్నట్టుగా అనిపిస్తోందంటున్నారు.!

### ఉద్దేశపూర్వకంగానే చోరీలు?

కోరుట్ల పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కన గల స్థలంలో ఇరువైపులా 'కౌన్సిలర్ల' వ్యాపార దుకాణాలు ఉంటాయి. అయినా ధైర్యంగా ముఖాలకు నల్లని ముసుగుకట్టుకుని మరీ దొంగిలించుకుపోతున్నరంటే ఏదో బలమైన కారణం ఉండే ఉంటుందని చర్చించుకుంటున్నారు. అక్కడ ఉన్న పంక్చర్ షాపు, వెల్డింగ్ షాపుల్లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు చొరబడ్డారు. గత ఆగష్టు 14 తేదీన కూడా రూ.5000 విలువ గల సీసీ కెమెరాలు చోరీ జరిగింది అని కోరుట్ల పోలీసు స్టేషన్ లో సీసీ కెమెరాల యజమాని తోట గంగాధర్ ఫిర్యాదు చేశారు. ఆ 'చోరులు' ఇంకా పట్టుబడక ముందే.. మరో సారి అతనికే చెందిన సీసీ కెమెరాలను మళ్లీ దొంగిలించారు. ఈసారి రూ.10 వేల ఖరీదైన సీసీ కెమెరాలు చోరీ కావడం కలకలం రేపుతోంది.

**అంటే.. అతనికి పడిరాని వారెవరో ఉద్దేశపూర్వకంగానే సీసీ కెమెరాలను ఎత్తుకెళుతున్నారన్నది స్పష్టమవుతున్నా.. నిజానిజాలు 'పోలీసుల దర్యాప్తు' ద్వారానే వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.!**






### పోలీసులు దృష్టి పెడితే 'ఎంత సేపూ'!?

నిజానికి 'పోలీసులు దృష్టి పెడితే 'ఎంత సేపూ'.. అని కోరుట్ల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల కోరుట్ల, మెట్ పల్లిల్లో కొన్ని రోజులుగా చిల్లర దొంగతనాలు జరుగుతున్నాయి. ఇవి సీసీ కెమెరాల్లో రికార్డైనా, దొంగలు మాత్రం పట్టుబడట్లేదు. రాత్రిపూట పెట్రోలింగ్ ను పెంచి దొంగలను తక్షణమే పట్టుకోవాలని పట్టణ ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

**ఈ ఇష్యూ వెనుక అసలేముందని 'క్షేత్రస్థాయి' విచారణ చేపడితే అసలు దొంగలెవరో పట్టుబడే అవకాశాలున్నాయంటున్నారు.**

# మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించాలి



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట ఉన్న అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల ముసుగులు తొలగించి, ఆవిష్కరించాలని అఖిలపక్షాల దళిత నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవన్ లో సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. మండలవాసుల ప్రధాన ఆత్మగౌరవ సమస్య అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలపై ముసుగులు ఉండడమేమిటని, ఈ విషయం బాధాకరమన్నారు. అన్ని పార్టీలకు చెందిన దళిత నాయకులు, కుల సంఘాల సభ్యులు విగ్రహావిష్కరణలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ఆవిష్కరణకు కొంత సమయం అడిగారని, ప్రస్తుతం ఆ సమయం కూడా ముగిసిపోయి ఏడాది గడుస్తోందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి, కలెక్టర్‌ను కలిసి విగ్రహాల ఆవిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించడమే కాకుండా త్వరలోనే వాటిని ఆవిష్కరించేలా వారిపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే దళితులకు భూములతో పాటు సబ్‌ప్లాన్‌నిధులను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేను నేరుగా కలిసే అవకాశం లేకుండా అగ్రవర్ణ నాయకులు అడ్డుగా ఉన్నారని, ఆయన్ను నేరుగా కలిసే అవకాశం దళితులకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్కపెల్లి సంపత్, మాతంగి శంకర్, మేడి అంజయ్య, బీజేపీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి, నాయకులు కనకం రాములు, మాతంగి అశోక్, లక్ష్మణ్, రెడ్డిగాని రాజు, అలువాల శంకర్, బొర్ర రవి, కన్నం లక్ష్మణ్, ఎల్కపెల్లి సంపత్, సూర్య, పారునంది జలపతి, కామెర వెంకటేశ్, మాతంగి హరీశ్, నగునూరి వంశీ, సిరిసిల్ల నర్సయ్య, నగునూరి శ్రీనివాస్, సిరిసిల్ల అంజయ్య, బొర్ర అజిత్, ఉప్పులేటి శంకర్, ఎల్కపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో మేము సైతం..

## సంపత్‌ల సైన్యం ఏకగ్రీవ తీర్మానం

**నేటి సాక్షి, కరీంనగర్:** ప్రజాసేవలో మేము సైతం అంటూ సంపత్‌ల సైన్యం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కరీంనగర్ జిల్లాలోని రంగు సంపత్ గౌడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం తెలిపింది. త్వరలోనే గ్రామగ్రామాన ఉన్న సంపత్ పేరు గల వ్యక్తులను కలుపుకొని, జిల్లా స్థాయిలో భారీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసేందుకు చర్చించింది. త్వరలో జరగబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో తాము భాగస్వామ్యం కావడానికి మంత్రి సీతక్కను కలవాలని తీర్మానించింది. అనంతరం రాష్ట్రస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. భవిష్యత్ కార్యాచరణపై త్వరలో మరోసారి సమావేశమై చర్చించుకుంటామని రాష్ట్రస్థాయి నాయకులు ప్రకటించారు.



### ఉమ్మడి జిల్లా కమిటీ నియామకం

సంపత్‌ల సైన్యం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీని ప్రకటించారు. కన్వీనర్ గా ముక్కెర సంపత్, కో కన్వీనర్లుగా రంగు సంపత్ గౌడ్, దుర్గం సంపత్‌గౌడ్, పింగిలి సంపత్ రెడ్డి, జంపాల సంపత్‌నాయి, భూసారపు సంపత్, ఎలగందుల సంపత్, తాళ్లపల్లి సంపత్, శనిగరం సంపత్, గొర్రె సంపత్, సముద్రాల సంపత్‌ను ఎన్నుకున్నారు. సంపత్‌ల సైన్యం సన్నాహాక సమావేశంలో జంపాల సంపత్ నాయి అధికారికంగా ప్రకటించారు.





నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 28 అక్టోబర్ 2025 కరీంనగర్


# ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు భారత్ సన్నద్ధం

సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో బరిలోకి.. • సిరీస్ కు అందుబాటులోకి జస్ప్రీత్ బుమ్రా

భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇటీవల జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టు విజయం సాధించింది. తొలి 2 వన్డేల్లో కంగారూలు నెగ్గగా, మూడో వన్డేలో టీమిండియా ఘన విజయం సాధించింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య అక్టోబర్ 29 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. టీ20 సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు ప్రారంభమవుతాయి. అదే సమయంలో మధ్యాహ్నం 1:15 గంటలకు అన్ని మ్యాచ్‌ల టాస్ వేస్తారు. ఇటీవల జరిగిన వన్డే సిరీస్ మ్యాచ్‌లు ఉదయం 9:00 గంటలకు మొదలయ్యేవి. టీ20 సిరీస్‌లో ఇండియా జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జట్టులో కీలకమైన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సిరీస్ కు అందుబాటులోకి వచ్చాడు. విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దూబే, సంజు శాంసన్, వరుణ్ చక్రవర్తి వంటి స్టార్ ఆటగాళ్లు టీ20 జట్టులో భాగం కానున్నారు. అయితే, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి కోలుకోని కారణంగా టీ20 సిరీస్‌కు అందుబాటులో లేదు. వన్డే సిరీస్‌లాగే టీ20 సిరీస్‌లోనూ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా మిచెల్ మార్ష్ వ్యవహరించనున్నాడు. అయితే తొలి రెండు టీ20 మ్యాచ్‌లకు ఆసీస్ జట్టును ప్రత్యేకంగా ప్రకటించారు. ఆ తర్వాత మూడో టీ20కి వేరే జట్టును, నాల్గవ, ఐదవ టీ20లకు వేరే జట్టును ప్రకటించారు. ఇందులో జోష్ ఇంగ్లిష్, మార్కస్ స్టోయినిస్, టిమ్ డేవిడ్ అందుబాటులోకి వచ్చారు. అలాగే ట్రావిస్ హెడ్, మాథ్యూ షార్ట్ కూడా టీ20 జట్టులో ఆడనున్నారు. అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరగనున్న మ్యాచ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. మెుత్తం 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుండగా.. గబ్బా వేదికగా చివరి టీ20 షెడ్యూల్ చేశారు. వన్డే సిరీస్ కోల్పోయిన భారత్, టీ20 సిరీస్ లో ఎలాగైనా నెగ్గాలని భావిస్తోంది.

తొలి టీ20 – అక్టోబర్ 29 – కాన్‌బెర్రా – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

రెండవ టీ20 – అక్టోబర్ 31 – మెల్‌బోర్న్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

మూడవ టీ20 – నవంబర్ 2 – హెబార్ట్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు



నాల్గవ టీ20 – నవంబర్ 6 – గోల్డ్ కోస్ట్ – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు

ఐదవ టీ20 – నవంబర్ 8 – గబ్బా – భారత టైం ప్రకారం మధ్యాహ్నం 1:45 గంటలకు




## శ్రేయస్ అయ్యర్ పక్కటెములకు గాయం

సిడ్నీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మూడో వన్డేలో హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ బ్యాటర్ అలెక్స్ కేరీ షాట్ ఆడగా అది మిస్‌టైమింగ్ కావడంతో బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్ నుంచి బ్యాక్‌కి పరిగెత్తిన శ్రేయాస్ అయ్యర్.. డైవ్ చేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ అందుకున్నాడు. అయితే ఈ క్యాచ్‌ను అందుకునే సమయంలో శ్రేయాస్ బలంగా నేలను గుద్దుకోవడంతో.. అతడి పక్కటెముకలకు గాయమైంది. ఫిజియో వచ్ చూడగా.. శ్రేయాస్ తీవ్రమైన నొప్పితో బాధపడుతుండడంతో గ్రౌండ్ నుండి వెళ్లిపోయాడు. ఇక వెంటనే బీసీసీఐ వైద్య బృందం శ్రేయాస్‌ను సిడ్నీలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన వైద్య పరీక్షల్లో.. శ్రేయాస్‌కి అంతర్గత రక్తస్రావం అవుతున్నట్లు రిపోర్టులో వచ్చింది. దీంతో అతన్ని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు పీటీఐ తెలిపింది. ఓ బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయాస్ అయ్యర్ పక్కటెముకల్లో గాయమైంది. రిపోర్టుల్లో అతడికి రక్తస్రావం అవుతున్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని ఐసీయూలో చేర్చాం. కనీసం 2 నుంచి 7 రోజుల పాటు అతడు వైద్యుల పర్యవేక్షణలోనే ఉంటాడు. రక్తస్రావం ఆగి, ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటే అప్పుడు తదుపరి చర్యలు తీసుకుంటారన్నాడు. మరో బీసీసీఐ అధికారి మాట్లాడుతూ.. శ్రేయస్ అయ్యర్ గాయపడిన వెంటనే టీమ్ డాక్టర్, ఫిజియో ఎలాంటి అవకాశాలను తీసుకోలేదు. వెంటనే అతడిని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. లేకపోతే అతడికి ప్రాణాల మీదకు వచ్చి ఉండొచ్చు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. శ్రేయస్ అయ్యర్ ఎంతో ధృఢమైన వ్యక్తి.. అతడు త్వరగా కోలుకుని వస్తాడని చెప్పాడు. నిజానికి శ్రేయాస్ అయ్యర్ మూడు వారాల్లో కోలుకుంటాడని మొదట వార్తలు వచ్చాయి. ఇప్పుడు అంతర్గత రక్తస్రావం జరుగుతుండడంతో అతడు కోలుకునేందుకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో అతడు చాలా కాలం పాటు ఆటకు దూరం అయ్యే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో శ్రేయాస్ అయ్యర్ దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు.

## దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా బావుమా

### భారత్‌తో టెస్ట్ సిరీస్ జట్టు ప్రకటన



నవంబర్ నెలలో దక్షిణాఫ్రికా భారత్ పర్యటనకు వచ్చి 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లను ఆడనుంది. టెస్ట్ సిరీస్‌తో ప్రారంభం కానుంది, దీని మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు జరుగుతుంది. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు భారత్‌తో జరిగే టెస్ట్ సిరీస్ కోసం తమ జట్టును ప్రకటించింది. టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రెండో హోమ్ టెస్ట్ సిరీస్ ఇది, దీనికి ముందు గిల్ అండ్ టీమ్ వెస్టిండీస్‌తో జరిగిన 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2–0తో గెలిచింది. దక్షిణాఫ్రికా తన చివరి టెస్ట్ సిరీస్‌ను పాకిస్తాన్‌తో 1–1తో ముగించింది, మొదటి మ్యాచ్ పాకిస్తాన్ గెలిస్తే, రెండో మ్యాచ్ దక్షిణాఫ్రికా గెలిచింది. టెంబావుమాతో పాటు కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, టోనీ, డీ జోర్జి, జుబేర్ హంజా, సైమన్ హర్మర్, మార్కో యాన్సెన్, కేశవ మహరాజ్, ఎయిడెన్ మార్క్‌రమ్, వియాన్ ముల్డర్, సెనురన్ ముత్తుసామి, కగిసో రబడా, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెరినెలు చోటు దక్కించుకున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025–27 ఎడిషన్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. సొంతగడ్డపై జరిగే సిరీస్‌లు గెలిస్తేనే టీమిండియా ఫైనల్ అవకాశాలు మెరుగుపడుతాయి. తొలి రెండు ఎడిషన్స్‌లో ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న భారత్.. మూడో ఎడిషన్‌లో తృటిలో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. ఈ ఎడిషన్‌లో సౌతాఫ్రికా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. వరల్డ్ ఛాంపియన్ అయిన సౌతాఫ్రికా.. పాకిస్థాన్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత్‌లో గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతుంది. నవంబర్ 14 నుంచి కోల్‌కతా, 22 నుంచి గువాహతి వేదికగా టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ కోసం ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. వెస్టిండీస్‌తో ఆడిన జట్టునే దాదాపు కొనసాగించే అవకాశం ఉంది.

**దక్షిణాఫ్రికా టెస్ట్ జట్టు**

టెంబా బావుమా (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సెన్, ఎయిడెన్ మార్క్రమ్, జుబైర్ హంజా, కేశవ్ మహారాజ్, రయాన్ రికెల్టన్, టోనీ డి జోర్జీ, సెనరన్ ముత్తుసామి, ట్రిస్టన్ స్టబ్స్, కోర్బిన్ బోష్, కగిసో రబాడా, కైల్ వెరెన్నే, వియాన్ ముల్డర్, సైమన్ హార్మర్.

## కోహ్లీ, రోహిత్ నాశనం కోరుకున్నారు

### ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు



సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలమవ్వాలని కొంతమంది కోరుకున్నారని, వారు రిటైర్మెంట్ ప్రకటించాలని భావించారని తెలిపాడు. ఈ ఇద్దరిపై అనవసరమైన నెగటివిటీని క్రియేట్ చేస్తూ విమర్శలు గుప్పించారని మండిపడ్డాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, రోహిత్ తొలి మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ కాగా.. రోహిత్ తొలి మ్యాచ్‌లో 8 పరుగులకే ఔటయ్యాడు. ఆఖరి మ్యాచ్‌లో ఇద్దరూ అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. రోహిత్(121) సెంచరీతో చెలరేగగా.. కోహ్లీ(74) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన కోహ్లీపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ ప్రకటించాలనే మాటలు వినిపించాయి. ఈ విమర్శలపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఏబీ డివిలియర్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. 'ప్రజలు ఏం అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. అసలు వారిని ప్రజలు అని పిలవచ్చో లేదో కూడా తెలియదు. క్రీడాకారులు తమ కెరీర్ చివరి దశకు చేరుకోగానే.. బొద్దింకల్లా బొక్కల్లో నుంచి బయటకు వచ్చినట్లు వచ్చి విమర్శలు గుప్పిస్తారు. ఇలా ఎందుకు చేస్తారు? దేశం కోసం, క్రికెట్ కోసం తమ జీవితాన్ని ధారపోసిన ఆటగాళ్లపై ఎందుకు ఇంత నెగటివిటీని పెంచుతారు? వారిని గౌరవించుకోవడానికి ఇదే సరైన సమయం. గత కొద్ది నెలలుగా కోహ్లీ, రోహిత్ చాలా విమర్శలు ఎదుర్కొన్నారు. కారణం ఏంటో తెలియదు కానీ ప్రతీ ఒక్కరు కోహ్లీ, రోహిత్‌లను తక్కువ చేసే ప్రయత్నం చేశారు. నేను కొంతమంది గురించి ఈ వ్యాఖ్యలు చేస్తున్నాను. ఎందుకంటే మెజార్టీ ప్రజలు రోహిత్, విరాట్ కోహ్లీలను ఆరాధిస్తారు. వారి అద్భుతమైన కెరీర్‌ను కొనియాడుతారు. వారి సక్సెస్‌ను సంబరాలు చేసుకుంటారు. వారి సక్సెస్‌ను మరోసారి సెలెబ్రేట్ చేసుకోవడానికి ఇదే అద్భుతమైన సమయం'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు.



## చెన్నై సూపర్ కింగ్స్ నాయకుడిగా సంజూ శాంసన్!?

వచ్చే ఐపీఎల్‌లో కొన్ని జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చే అవకాశం ఉంది. మినీ వేలం తరువాత టీమ్‌లో ఆటగాళ్లను బట్టి.. కొత్త కెప్టెన్ ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లు కచ్చితంగా కెప్టెన్లను మారుస్తారని ప్రచారం జరుగుతోంది. సంజూ శాంసన్ రాజస్థాన్‌ను వీడడం దాదాపు ఖాయమైంది. వచ్చే సీజన్ ఐపీఎల్‌కు అన్ని టీమ్‌లు రెడీ అవుతున్నాయి. మినీ వేలానికి ముందు ప్లేయర్లపై ఓ అంచనాకు రానున్నాయి. కొన్ని టీమ్‌లు కెప్టెన్లను మార్చే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌ను మార్చే అవకాశం లేదు. కమ్మిన్స్ నాయకత్వంలోనే సన్‌రైజర్స్ ఓసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కమ్మిన్స్‌ను ఎస్‌ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్‌కు పూర్తి నమ్మకం ఉంది. ముంబై ఇండియన్స్‌ను హార్దిక్ పాండ్యా నడిపించనున్నాడు. ఈ సీజన్‌లో పాండ్యా నాయకత్వంలో టాప్–4లో నిలిచింది. 2024 సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కాదని.. పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కోల్‌కతా నైట్ రైడర్స్ వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అజింక్య రహానే స్థానంలో యువ కెప్టెన్‌ను ఎంపిక చేస్తారని అంటున్నారు. మినీ వేలం తరువాత కెప్టెన్ ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఎలాంటి అంచనాలు లేకుండా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా ఎంపికైన రజత్ పాటిదార్.. తొలిసారి ట్రోఫీని అందించాడు. వచ్చే సీజన్‌కు కూడా రజత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా రాకతో పంజాబ్ కింగ్స్ టీమ్ జాతకం మారిపోయింది. అద్భుతమైన బ్యాటింగ్.. స్ఫూర్తిదాయకమైన నాయకత్వంతో పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకువచ్చాడు. వచ్చే ఏడాది కూడా అయ్యర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ సీజన్‌లో అక్షర్ పటేల్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. మినీ వేలం తరువాత ఢిల్లీ కూడా కెప్టెన్సీ విషయంలో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా.. వద్దా.. అని చెన్నై సూపర్ కింగ్స్ ఆలోచిస్తోంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను టీమ్‌లోకి తీసుకుంటే అతడికే కెప్టెన్సీ కూడా అప్పగించే అవకాశం ఉంది. ఇతర స్టార్ ప్లేయర్లు ట్రేడ్ జరగకపోతే.. రుతురాజ్ కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ మార్పు దాదాపు ఖాయమైంది. సంజూ శాంసన్ టీమ్‌ను వీడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో రియాన్ పరాగ్ లేదా మరో స్టార్ ప్లేయర్‌ను మినీ వేలంలో తీసుకుని కెప్టెన్‌గా నియమించే ఛాన్స్ ఉంది. ఒకవేళ సంజూ టీమ్‌లోనే ఉంటే.. అతనే కెప్టెన్‌గా కొనసాగుతాడు.

## భారత ఓపెనర్ ప్రతికా రావల్‌కు తీవ్ర గాయం

2025 మహిళల వరల్డ్‌కప్ లీగ్ స్టేజ్‌లో భారత్–బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. తొలి నుంచీ వర్షం ఆటకు అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 27 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 27 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ విజయం వైపునకు దూసుకెళ్తుండగా వర్షం మరోసారి ఆటకం కలిగించింది. 8.4 ఓవర్ల వద్ద వర్షం రావడంతో ఆట ఆగిపోయింది. అప్పటికి భారత్ స్కోర్ 57–0 గా ఉంది. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్‌తు అతిపెద్ద షాక్ తగిలింది. సెమీఫైనల్‌కు ముందు స్టార్ ఓపెనర్ గాయపడడం టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌ను ఆందోళనకు గురిచేస్తుంది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ ప్రతికా రావల్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు తీవ్ర గాయానికి గురైంది. దీప్తి శర్మ బౌలింగ్‌లో బంగ్లా బ్యాటర్ ఆఫ్ సైడ్? బాదిన షాట్ బౌండరీ వైపునుకు దూసుకెళ్తుంది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న ప్రతీక బంతిని ఆపే ప్రయత్నంలో జారి



పడింది. దీంతో ఆమె కాలి చీలమండ మెలికపడి నొప్పితో విలవిల్లాడింది. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి ఆమెను మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ప్రతీక కుంటుతూ కనిపించింది. 'ఫీల్డింగ్ చేస్తుండగా ప్రతీకా రావల్ గాయపడింది. ఆమె కాలి చీలమండకు గాయమైంది. ప్రస్తుతం ఆమె స్కానింగ్‌కు వెళ్లింది. రిపోర్టులు రావాల్సి ఉంది. బీసీసీఐ వైద్య సిబ్బంది మాత్రం ఆమె పురోగతిని పర్యవేక్షిస్తుంది' అని టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్ పేర్కొంది. కాగా, ఈ టోర్నీలో ప్రతీకా ఓపెనర్‌గా భారత్‌కు అద్భుతమైన ఆరంభాలు ఇస్తోంది. గత మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 122 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో సత్తా చాటింది. ప్రస్తుత టోర్నీలో ప్రతీక 6 ఇన్నింగ్స్‌ల్లో 51 యావరేజ్‌తో 308 పరుగులు చేసింది. అయితే భారత్ ఈనెల 30 (గురువారం) రెండో సెమీఫైనల్ ఆడాల్సి ఉంది. ఈ పోరులో బలమైన ఆస్ట్రేలియాను ఢీ కొట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రతీక తొందరగా కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ రద్దు అవ్వడంతో ఇరుజట్లకు చెరో పాయింట్ దక్కింది. దీంతో భారత్ 7 మ్యాచ్?ల్లో 3 విజయాలతో భారత్ (7 పాయింట్లు) నాలుగో స్థానంతో లీగ్ స్టేజ్?ను ముగించింది. మరోవైపు బంగ్లాదేశ్ ఏడింటిలో ఒకే ఒక్క విజయం (3 పాయింట్లు)తో ఏడో స్థానంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక టోర్నీలో ఒక్క ఓటమి లేని ఆస్ట్రేలియా (13 పాయింట్లు) టాప్‌లో ఉండగా, ఇంగ్లాండ్ (11 పాయింట్లు), సౌతాఫ్రికా (10 పాయింట్లు) రెండు, మూడు స్థానాల్లో వరుసగా ఉన్నాయి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..








# బాలీవుడ్ క్రమశిక్షణా రాహిత్యంపై పంచ్

ఒకరిని పొగడటం అంటే ఇంకొకరిని తిట్టడం కాదు! కానీ ఇక్కడ శ్రుతిహాసన్ దక్షిణాది చిత్రసీమ గురించి ప్రశంసలు కురిపించిన తీరు కచ్చితంగా హిందీ చిత్రసీమతో పోలికలు, లోపాలను బహిర్గతం చేసింది. దక్షిణాది పరిశ్రమలో ప్రతిదీ క్రమశిక్షణతో నడిపిస్తారు. ఇక్కడ సంస్కృతి సాంప్రదాయం గొప్పవి. కొబ్బరి కాయ కొట్టి, పూజలు పునస్కారాలతో సినిమాల ప్రారంభోత్సవాలు ఘనంగా చేస్తారు. సాంప్రదాయాలు ఆచారాలను నమ్ముతారు. ఇక్కడ వినయం గౌరవంలో తగ్గరు. సెట్లో నియమాలను అందరూ పాటిస్తారని హిందీ పరిశ్రమలో ఇలాంటివి చూడలేదు అని తెలిపారు. నిజానికి కొంత కాలంగా హిందీ చిత్రసీమలో క్రమశిక్షణా రాహిత్యం గురించి చాలా చర్చ సాగుతోంది. స్టార్లకు ఇష్టానుసారం ఆలస్యంగా సెట్స్ కి వచ్చే అలవాటు ఉంది. అభినవ్ కశ్యప్ లాంటి దర్శకుడు పదే పదే ఖాన్ ల త్రయం క్రమశిక్షణా రాహిత్యం గురించి విమర్శిస్తున్నారు. క్వీన్ కంగన రనౌత్ చాలా సందర్భాల్లో ఉత్తరాది అగ్ర హీరోల ఆధిపత్య ధోరణి, మనస్తత్వంపై చాలా చెణుకులే వేసారు. దక్షిణాది పరిశ్రమలో గౌరవం ఇచ్చి పుచ్చుకునే విధానం గురించి, వర్క్ కల్చర్ గురించి ప్రశంసలు కురిపించిన కంగన, ఉత్తరాది స్టార్ల క్రమశిక్షణా రాహిత్యాన్ని దెప్పి పొడిచింది. ఇటీవల అనురాగ్ కశ్యప్ సైతం ఉత్తరాది పరిశ్రమలో క్రమశిక్షణ– సరైన నడవడిక లేకపోవడం వల్ల సౌత్ కి వచ్చేశానని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఇక్కడే నటిస్తూ, దర్శకుడిగాను కొనసాగుతున్నారు. ఇటీవల ఓ సినిమా మేకింగ్ విషయంలో తలమునకలుగా ఉన్నారు కశ్యప్. ప్రేమ.. పని... ఉద్యోగం గురించి నిజాయితీగా మాట్లాడితే సమాజం హర్షించదని కూడా శ్రుతి వ్యాఖ్యానించింది. నిజం మాట్లాడితే ఎదుటివారిని జనం వేలెత్తి చూపిస్తారని పేర్కొంది. తన కాస్మోటిక్ సర్జరీల గురించి నిజాయితీగా బహిరంగంగా మాట్లాడినందుకు జనం ఇలానే ప్రవర్తిస్తారని అంది. బయట ఎవరో ఏదో అనుకుంటారని నన్ను నేను మార్చుకోలేను.. నాలాగే నేను ఉంటాను! అని తెలిపింది.



# మన శంకర్ వరప్రసాద్ గారు

## హాట్ కేకులా బిజినెస్ పార్ట్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో సినిమాల నాన్ థియేటర్ బిజినెస్ గాలిలో దీపంలా మారిపోతున్న తరుణంలో, ఏకంగా షూటింగ్ దశలో ఉండగానే నాన్ థియేట్రికల్ పూర్తి చేసుకోవడం అనేది ఒక ఆసక్తికరమైన పరిణామం అనే చెప్పాలి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ జీ సంస్థ దక్కించుకున్నట్లుగా సమాచారం. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది.

# గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా

నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట. దాంతో రాహుల్ రవీంద్రన్ ఆ పాత్ర చేయమని ప్రముఖ నటుడు 'వెన్నెల' కిశోర్ ను కోరాడట. ఎందుకంటే... 'వెన్నెల' కిశోర్, రాహుల్ రవీంద్రన్ మధ్య మంచి స్నేహం ఉంది. మాములూ గా అయితే రాహుల్ రవీంద్రన్ మాటను 'వెన్నెల' కిశోర్ ఎప్పుడూ కాదని చెప్పడు. కానీ ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, కమెడియన్ ఇమేజ్ ఉన్న తాను అలాంటి సీరియస్ పాత్ర చేస్తే జనం యాక్సెప్ట్ చేయరని కిశోర్ స్పష్టం చేశాడట. దాంతో ఇక గత్యంతరం లేక తానే ఆ పాత్రను చేశానని రాహుల్ తెలిపాడు. ఇటీవల వచ్చిన 'ది గర్ల్ ఫ్రెండ్' ట్రైలర్ లో రాహుల్ రవీంద్రన్ కనిపించాడు. నిజానికి తాను మల్టిపుల్ టాస్క్ చేయలేనని, అందుకే దర్శకత్వం, నటన ఒకేసారి చేయడం ఇష్టముండేది కాదని రాహుల్ రవీంద్రన్ తెలిపాడు. తాను గతంలో దర్శకత్వం వహించిన 'చి.లా.సౌ.', 'మన్మధుడు –2' చిత్రాలలో అందుకే నటించలేదని తెలిపాడు. కానీ ఈ సినిమాలో మాత్రం ఆ పాత్ర చేయకతప్పలేదని అన్నాడు. నిజానికి రాహుల్ ఫస్ట్ ఛాయిస్ అయిన సందీప్ రెడ్డి వంగా ఈ పాత్రను చేసి ఉంటే... సినిమాకు ఖచ్చితంగా ప్లస్ అయ్యి ఉండేది. ఎందుకంటే... 'పుష్ప' సినిమా తర్వాత హిందీలో రష్మికా మందణ్ణకు మళ్ళీ ఆ రేంజ్ హిట్ ఇచ్చిన సినిమా 'యానిమల్'. దాని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ, రశ్మిక స్క్రీన్ షేర్ చేసుకుని ఉంటే... ఖచ్చితంగా అది ఉత్తరాది ఆడియెన్స్ లోనూ క్యూరియాసిటీ క్రియేట్ చేసి ఉండేది.





# ఆనాటి సీన్ ఇప్పటికీ గుర్తుంది

## బాహుబలి నిర్మాణంపై రాజమౌళి

బాహుబలి రెండు పార్టులను కలిపి ఒకే సినిమాగా తీసుకువస్తున్న క్రమంలో ఈ రీ రిలీజ్ సినిమాకు భారీ క్రేజ్ వస్తోంది. రెండు పార్టులను కలపడంతో పాటు కొన్ని కొత్త సీన్లను కూడా యాడ్ చేసినట్టు తెలుస్తోంది. ఇక మూవీని ప్రమోట్ చేయడానికి రాజమౌళి, ప్రభాస్, రానా రెడీ అయిపోయారు. ఈ ముగ్గురూ కలిసి తాజాగా ఓ ఇంటర్వ్యూలో సందడి చేశారు. బాహుబలి సమయంలోని చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్ మాట్లాడుతూ.. పదేళ్లు అవుతోంది కదా.. మీకెలా అనిపిస్తోందని అడిగాడు. తనకు ఇప్పటికీ కొన్ని సీన్లు అలాగే మైండ్ లో ఉండిపోయాయని తెలిపాడు జక్కన్న. మరీ ముఖ్యంగా కట్టప్ప బాహుబలిని చంపడానికి కత్తి పట్టుకున్న టైమ్ లో ఇచ్చిన ఎక్స్ ప్రెషన్లు ఇప్పటికీ తన మైండ్ లో ఉండిపోయాయన్నాడు. అలాగే భళ్లాల దేవుడి విగ్రహాన్ని పైకి లేపే సమయంలో చేతులు వణికాయంటూ ప్రభాస్ గుర్తు చేసుకున్నాడు. ఇక ప్రభాస్ సభలో తల నరికే సీన్ గురించి కూడా మాట్లాడుకున్నారు. ఆ సీన్ మూడో రోజు ప్రభాస్ తల నరుకుతాడని రానా గుర్తు చేశాడు. అవును అది ఆ సీన్ లో చాలా బాగుంటుంది అన్నాడు రాజమౌళి. అవును అది మాట్లాడుకోవడానికి బాగుంది కానీ అంటూ ప్రభాస్ అన్నాడు. అంతకు మించి ప్రోమోలో చూపించలేదు. ముగ్గురూ ఇందులో సరదాగా మాట్లాడుకున్నారు. ఈ ఇంటర్వ్యూ బ్లాస్ట్ కావడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో సందడి చేశారు. షూటింగ్ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఓ కీలక సన్నివేశం గురించి రాజమౌళి ప్రస్తావించగా.. 'ఇప్పుడు బాగానే ఉంది. కానీ, అప్పుడు..' అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. తాజాగా ప్రోమో విడుదలైంది. పూర్తి వీడియో త్వరలోనే రిలీజ్ కానుంది.





Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
28 అక్టోబర్ 2025


# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు





- ఎస్ఐ. కే. సురేష్ బాబు
- అనుమానాస్పద ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు

**నేటి సాక్షి. :పాములపాడు అక్టోబర్ 27 :** పాములపాడు మండలం గ్రామం లో ఈ రోజు జిల్లా ఎస్పీ సునీల్ షేరన్ ..ఆదేశముల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆదేశాలు మేరకు ఆత్మకూరు రూరల్ సి.ఐ. సురేష్ కుమార్ రెడ్డి మేరకు, మరియు పాములపాడు SI సురేష్ బాబు ఆధ్వర్యంలో పాములపాడు మండలం కేంద్రంలో కార్డన్ సర్చ్ నిర్వహించడమైనది. ఎస్ ఐ.సురేష్ బాబు మాట్లాడుతూ రౌడీ షీటర్లు అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలోవిస్తృతంగా సోదాలు నిర్వహించి అక్రమ మద్యం కలిగి ఉన్న బాలయ్య ను అరెస్ట్ చేసి 25 క్వార్టర్ బాటిళు స్వాధీనం చేసుకొని అలాగే సరి అయిన ధ్రువపత్రాలు లేని 10 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు. అని హెచ్చరించారు. ఎస్ఐ సురేష్ బాబు మండల ప్రజలకు ముఖ్యమైన సూచనలు అవగాహన కల్పించడం జరిగింది . రోడ్డు భద్రతపై పంచసూత్రాలు అయిన 1. హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, 2. సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, 3. మద్యం త్రాగి వాహనము నడపరాదని, 4. సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, 5. ఓవర్ లోడ్ ఆటోలలో ప్రయాణం చేయరాదని, తెలియజేయడం జరిగినది.మీరు నడుపు వాహనములకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, నడిపే వ్యక్తికి ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్స్, ఆప్స్, OTP ల గురించి, ఆన్లైన్ ట్రాన్సక్షన్స్, ఆన్లైన్ లో ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెబితే నమ్మవద్దని, అలాగే తెలిసినవారు ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామంటే నమ్మవద్దని, స్వయంకృషిని నమ్ముకోవాలని తెలియజేయడం జరిగింది . మహిళలపై జరిగే నేరాలు గురించి, బాల్య వివాహాలు గురించి వివరించడం జరిగింది.దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు జరుగుతున్నాయి కాబట్టి విలువైన ఆభరణములు, వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండవలెనని, ఒంటరిగా వెళ్లకూడదని, రైతులు పంట పొలాలకు మందులు కొట్టేటప్పుడు తప్పనిసరిగా నోటికి గుడ్డ కట్టుకోవాలని లేదా మాస్క్ వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. లేనట్లయితే ఆ మందు పిచికారి చేసేటప్పుడు గాలిపీల్చి అస్వస్థకు గురవుతారని, ఇటీవల కాలంలో కొన్ని కుటుంబ కలహాలతో, అప్పులు అని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని కనుక ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోకూడదని, మీకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేయడం జరిగినది. ఇటీవల కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని, తల్లిదండ్రులు పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎస్ఐ సురేష్ బాబు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ మందిర్ వద్ద రేకుల శేడ్ పనులు ప్రారంభం



**నేటి సాక్షి . కొమరం భీమ్ ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రం లోని R. R కాలనీ లో ఈరోజు హనుమాన్ మందిర్ వద్ద రేకుల శేడ్ కు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభం చేసిన ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు గారు అలాగే ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మసాదే చరణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చునర్కర్ వసంత్ రావు గారు మాజీ ఎంపీటీసీ బాబురావు గారు శంకర్ పటేల్ గారు మరియు గ్రామస్థులు ఈకార్యక్రమంలో పాలుగోన్నారు

# రహదారిపై పేరుకుపైన మట్టి ప్రయాణికుల ఇబ్బందులు



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 27):** రహదారిపై పేరుకుపోయిన మట్టితో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం సమీప రహదారిపై ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరదలు రావడంతో రోడ్డుపై మట్టితో పాటు బురద, ఇసుక పేరుకుపోయింది. రోడ్డులో సగం మట్టితో నిండిపోవడంతో మిగతా సగంలోనే వాహనదారులు ప్రయాణాలు కొనసాగిస్తూ ఇబ్బంది పడుతున్నారు. మట్టి పేరుకపోయిన రోడ్డుపై వెళ్లే వాహనాలు అదుపు తప్పి కింద పడు తున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మారం-పెద్దపల్లి డబుల్ రోడ్డు అయినప్పటికి సింగిల్ రోడ్డుగా మారిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై పేరుకపోయిన మట్టిని తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహదారులు కోరుతున్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శ్రావణి కుటుంబ సభ్యుల ధర్నా




**నేటి సాక్షి.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా//ఈ నెల 18 :** న దహేగాం మండలం గేర్రె గ్రామంలో శ్రావణి అనే వివాహిత హత్య కేసు నేపథ్యంలో ఆమె హత్యకు కారకులైన సత్తయ్య కుటుంబ సభ్యులను అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, ఉరిశిక్ష విధించాలని కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శ్రావణి కుటుంబ సభ్యుల ధర్నా మద్దతు పలికిన ప్రజా సంఘాలు.

# చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి విద్యార్థి విభాగం నేతల అభినందల వెల్లువ



- విద్యార్థి సంఘం ముఖ్య నేతలతో మోహిత్ రెడ్డి సమావేశం
- కోటి సంతకాల సేకరణను బాధ్యతగా తీసుకోవాలని సూచన

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌లను నియమించారు. జోన్ - 4 కింద ప్రకాశం, ఎస్‌పీఎస్ నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని నియమించారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడటంతో పలువురు పార్టీ నేతలు, విద్యార్థి విభాగం నేతలు పెద్ద ఎత్తున చెవిరెడ్డి నివాసంకు చేరుకుని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితో పాటు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలను శాలువలు, గజమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన విద్యార్థి విభాగం నేతలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేఖిస్తూ చేపట్టాల్సిన కోటి సంతకాల సేకరణ ను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ నేతలతో కలసి విద్యార్థి సంఘం నేతలు ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి సంఘం నేతలు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా లో రేపు రైతు నేస్తం కార్యక్రమం

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు )జగిత్యాల :** వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం రేపు మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో ప్రత్తి మరియు మొక్కజొన్న కొనుగోలుపై మార్కెటింగ్, మార్కుఫెడ్ మరియు సిపిఐ అధికారులతో రైతులకు అవగాహన కల్పిస్తారు.కావున జగిత్యాల జిల్లా లోని రైతులు తమ సమీప రైతు వేదికలలో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్తి మరియు మొక్కజొన్న కొనుగోలుపై సందేహాలను నివృత్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ సూచించారు.

# మరికల్ మండలం ఎంపీడీవో గా జె భృతి విరాజ్ బాధ్యతల స్వీకరణ



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 26:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం ఎంపీడీవో గా భృతివి బాధ్యతలను సోమవారం నాడు స్వీకరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాల యంలో పనిచేస్తున్న సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవోకు శాలువలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు పవిత్రతను కాపాడండి



## తిరుచానూరు హిందూ ధర్మ పరిరక్షణ సమితి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్,అక్టోబర్ 27: పరమ పవిత్రమైన హిందూధర్మిక క్షేత్రం తిరుచానూరు పవిత్రతను కాపాడాలని కోరుతూ అమ్మవారి ఆలయం వద్ద తిరుచానూరు హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా తిరుచానూరులో పూర్తిస్థాయిలో మాంసాహార పదార్థాలు విచ్చలవిడిగా ఎక్కడబడితే అక్కడ అమ్మడం జరుగుతుంది .హిందూ ఎండోమెంట్ యాక్ట్ 1987 మరియు జీవో నెంబర్ 746,747 ప్రకారం తిరుచానూరులో ఆలయం వద్ద సాంప్రదాయమైనటువంటి విషయాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తుంది .మద్య మాంసాలు అమ్మడం చేయరాదు కానీ దీని వ్యతిరేకంగా తిరుచానూరు గుడి సమీపంలోని చికెన్ షాపులు అమ్మవారి పసుపు మండపం పక్కన చికెన్ షాపులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా అమ్మ వారి గేటు ఆనుకొని చికెన్ షాపులు పెట్టి 1987 చట్టం ప్రకారం ఈ విధమైనటువంటి పూర్తిగా నిషిద్ధం కానీ వీటిని అడిగే నాధుడు లేనటువంటి పరిస్థితి ఉంది, తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ఈవో వీటిని పరిశీలించి నిషేధించాల్సిన అవసరం ఉంది.కానీ వారు ఎవరు పట్టించుకోవడం లేదు కావున తిరుచానూరు ధర్మ పరిరక్షణ సమితి తరపున హిందూ ఎండోమెంట్ ఆక్ట్ 1987 జీవో నెంబర్ 747, 746 ప్రకారం నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ధార్మిక వ్యతిరేకమైన విషయాలను అడ్డుకోవాలని సమితి డిమాండ్ చేస్తుంది .జీవో నెంబర్ 747 746 ప్రకారం తిరుచానూరులో అన్యమత ప్రచారాలు కూడా చేయరాదని ఈ జీవోలు తెలియజేస్తున్నాయి.వీటిపై త్వరలో అధికారులను కలిసి వినతి పత్రం ఇవ్వనున్నాము.తిరుచానూరులో హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఈ సంస్థ శక్తి వంచన లేకుండా పని చేస్తుందనీ సమితి సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహేష్ దేగల,అధ్యక్షులు మునిరామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పొన్నా రవి కుమార్,ప్రధాన కార్యదర్శి గిరీష్ కుమార్ ,కార్యదర్శి బాల మురళీ కృష్ణ, పూర్ణ, జాయింట్ సెక్రటరీ తుమ్మలపల్లి సోము, వి.బాలాజీ,.టి. కిరణ్ కుమార్, డి.సుకుమార్,జే. కె యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి మక్తల్ నియోజకవర్గ ప్రజల ప్రత్యేక ధన్యవాదాలు



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 27 :** మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి చొరువతో నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఉన్న కోనేరు ముఖచిత్రాన్ని మార్చేసి రాబోయే ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాల జాతరకు కోనేరు అందుబాటులోకి తెచ్చిన మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి గారికి మక్తల్ నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# సి.ఎస్.ఆర్. నిధులతో ఎస్సీ హాస్టల్ నూతన భవనం మంజూరు



**నేటి సాక్షి (జిన్నారం) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో గత కొన్ని రోజులుగా శిథిలావస్థలో ఉన్న ఎస్సీ హాస్టల్లో ఉన్న విద్యార్థులు చాల ఇబ్బందులు పడుతున్న విషయం జిల్లా మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ కి తెలియజేయడంతో, పరిశ్రమ ప్రతినిధులతో ఉన్నతాధికారులతో సమీక్షించి 70 లక్షల రూపాయలతో నూతన భవనాన్ని మంజూరు చేయడం జరిగింది. ఈరోజు శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగిస్తూ పనులు చేపట్టారు. నూతన భవనాన్ని మంజూరు చేసినందుకు స్థానిక నాయకులు విద్యార్థులు జిల్లా మంత్రి కి పరిశ్రమల ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, మేదరి శంకరయ్య, గోకర్ వెంకటేష్, యనగండ్ల నరేందర్, పల్నాటి భాస్కర్, శ్రీనివాస్ యాదవ్ బాల్ రెడ్డి, ఎర్రవల్లి ప్రవీణ్, యాదిరెడ్డి,రంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# పేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ఏబీవీపీ ధర్నా



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 27 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న రూ, 8500 వేల కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్ లో విడుదల చేయాలంటూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు సోమవారం నాడు శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర జిల్లా మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తుల సందడి



**నేటి సాక్షి జిన్నారం (అమీన్పూర్) :** కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో తెల్లవారు జామునుండే భక్తుల సందడి కనిపించింది.మహా రుద్రాభిషేకం, సామూహిక అభిషేక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించాం.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసాం. దీపాలను వెలిగించేందుకు ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేశాం.ప్రతి సోమవారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నాం.కార్తీకమాసం సందర్భంగా స్వామివారి కృప అందరిపైనా ఉండాలని కోరుకుంటున్నాను శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తెలిపారు

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బండి సంజయ్‌కి ఆహ్వానం



**నేటి సాక్షి గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తి అయినా శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఈనెల 31వ తేదీన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఆలయ కమిటీ సభ్యులు సోమవారం నాడు కరీంనగర్లో ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు ఆహ్వానించిన వారిలో బేతల్లి రాజేందర్ రెడ్డి వంగల నరసింహారెడ్డి కాల్వ కొమురయ్య చింతల పరశురాములు తదితరులు ఉన్నారు

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- **అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత**
- **ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 32**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో తో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరి ష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరి ష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి , శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలంలోని అయిలాపూర్, సంగెం, నాగులపేట్, వెంకటాపూర్, గుమ్లాపూర్, మోహనరావు పేట్, చిన్న మెట్టుపల్లి, మాదాపూర్, ధర్మారం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల %ణ=ణూ% రఘువరన్ మరియు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పన్నాల అంజిరెడ్డి ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని రైతులు సద్వినియోగం చేసుకొని, కనీస మద్దతు ధర పొందాలని, దళారులని నమ్మి మోసపోవద్దని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని కేంద్రం నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏవో నాగమణి, ఐకేపీ ఏపీఎం సమత, ఏఎంసీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏలేటి శశింధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, దోడ బాపురెడ్డి ,పడాల కవిత లచ్చయ్య, జక్కుల రాజం, పోతుగంటి వెంక గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణా రెడ్డి, గుగ్గిళ్ల సురేష్ గౌడ్, రంజిత్ రెడ్డి, రకేష్ రెడ్డి,జనార్దన్, సుభాష్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటి, గంగ నర్సయ్య, అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు, ఐకేపీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# సర్వధర్మ సమ్మేళనం సామాజిక ఐక్యతకు నాంది

**పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 27 :** నారాయణపేట జిల్లా కొల్లంపల్లి దర్గా వద్ద సోమవారం నిర్వహించిన 25వ సర్వధర్మ సమ్మేళనం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ం జిల్లాలో ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేయడం చాలా మంచిది అన్ని మతాల సారం ఒక్కటే ప్రజలంతా భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి మెలిసి జీవించాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం అందరూ సమానమేనని, ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే తేడా ఉండదని తెలిపారు. "సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం నెలకొనడానికి సర్వధర్మ సమ్మేళనాలు ఇలాంటి కార్యక్రమాలు కీలకం అని తెలిపారు. భిన్న మతాల మధ్య ఐక్యతతో ముందుకు సాగితేనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు శాంతి, సామరస్యాన్ని కాపాడే బాధ్యతతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో వివిధ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు





- **సంగుపాలం కోడూరు గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు**
- **ఎస్సై శివకుమార్ ని అభినందించిన మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ సాపాటి**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** సంగుపాలెం కోడూరు పరిధిలో చందోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివకుమార్ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయుట జరిగినది. ఈ సందర్భంగా మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి చందోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివకుమార్ గారిని అభినందించి మండల పరిధిలో భద్రతకు వీరు చేస్తున్న కృషిని అభినందిస్తూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడా వీరి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు త్వరలో పూర్తి అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ గారు మాట్లాడుతూ CC కెమెరా ద్వారా భద్రత, నిఘా, రియల్ టైమ్ పర్యవేక్షణ మరియు సంఘటనలను రికార్డ్ చేయడం వంటివి ఇళ్ళు, కార్యాలయాలు, వ్యాపారాలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో నేరాలను నివారించడానికి, దొంగతనాలను ఆపడానికి, ప్రమాదాలు జరిగినప్పుడు సాక్ష్యాలను అందించడానికి, మరియు అవాంఛిత కార్యకలాపాలను నివారించడానికి ఉపయోగపడతాయి ఈ సందర్భంగా తెలియజేశారు. ఆధునిక %జఋఎ% కెమెరాలు పూర్తి చీకటిలో కూడా పనిచేస్తాయి మరియు 24/7 నిరంతర పర్యవేక్షణను అందిస్తాయి. రికార్డ్ చేయడం ద్వారా నేరస్థులను గుర్తించడానికి లేదా చట్టపరమైన చర్యలకు సాక్ష్యంగా ఉపయోగించవచ్చు అని తెలిపారు. గ్రామస్తులు చట్టాన్ని గౌరవించి భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని గ్రామస్తులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక





- డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో విరూపాక్షి గార్డెన్ లో A4 దుకాణాల వైన్ షాపుల కోసం డ్రా నిర్వహణ. A4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు. డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తు చర్యలు చెపట్టారు. రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ మరియు జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌లో స్వీకరించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. 71 మద్యం దుకాణాలలో SC సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు. ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యం ల పట్ల జాగ్రత్తగా ఉండండి



- తుఫాను నేపథ్యంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటా
- టీడీపీ యువ నాయకులు నిజామ్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చందోలు) :** పిట్టలవాని పాలెం మండలంలో అనేక గ్రామాల్లో తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి అని టీడీపీ యువ నాయకులు నిజామ్ తెలియజేసారు. మండల ప్రజలను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రతి ఒక్కటీ అందరికి అందుబాటులో ఉంచుతాం అన్నారు. ఆదివారం మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం రెండు పునరావస కేంద్రాలు ఎన్.బి జడ్పీ హైస్కూల్, మండల ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిందని కాలనీ ప్రజలకు వివరించారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వసతి ఏర్పాటు చేసిందని తెలిపారు. గతంలో కూడా ఎప్పుడూ ప్రజలకోసం అనేక సేవా కార్యక్రమాలు చేయటం మా కుటుంబాలకు ఆసరా గా మారినాయి అని ప్రజలు నిజామ్ తో అన్నారు. సేవ చేయటం నా బాధ్యత ప్రతి ఒక్కరికి ఇబ్బంది లేకుండా నేను పనిచేస్తానని భరోసా కలిపించారు.

# మొంథా తుఫాన్ ప్రభావం-అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంగా, అక్టోబర్ 28 ఉదయం నాటికి 'మొంథా' అనే పేరుతో తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. అక్టోబర్ 28 సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం కాకినాడ మధ్య మొంథా తుఫాను తీరాన్ని దాటే అవకాశం ఉందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ నెల 27 నుండి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంథా తుఫాను ప్రభావం వల్ల ఈ నెల 27, 28, 29 తేదీలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ , ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని, విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఏ విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అవసరం లేకుండా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు విజ్ఞప్తి చేశారు. బాపట్ల నియోజకవర్గం పరిధిలోని బీచ్ లను తాత్కాలికంగా మూసివేస్తున్నామని, యాత్రికులకు /భక్తులకు ప్రవేశం లేదని కార్తీక మాసం పురస్కరించుకొని కార్తిక సోమవారాలు పుణ్య స్థానాలు ఆచరించాలని ఉద్దేశంతో సముద్ర తీరాలకు రాదలిచిన భక్తులు ఈ విషయాన్ని గమనించి రావద్దని ఎమ్మెల్యే తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లడం తాత్కాలికంగా నిషేధించడం జరిగిందన్నారు. ఎవరు కూడా వేటకు వెళ్ళవద్దని, ఎవరైనా వెళ్ళి ఉంటే వారు కూడా వెంటనే తీరానికి తిరిగి వచ్చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తుపాన్ ప్రభావం ఉండే అవకాశమున్న తీర ప్రాంత మండలాల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది తు-పాన్ సమయంలో ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆరోగ్య శాఖకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే తెలిపారు.



# శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ సేవలు అభినందనీయం

- గుంటూరు కృష్ణా జిల్లాల మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు
- శ్రీ భార్గవి అధినేత సురేష్ లక్ష్మీ దంపతులకు ఘన సన్మానం
- సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గజేషన్ సెక్రెటరీ వహీద్ హుస్సేన్




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం మండలంలో గత 24 సంవత్సరాలుగా విద్యా, సేవా రంగాలలో శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పివి సురేష్ చేస్తున్న సేవలు అభినందనీయమని గుంటూరు కృష్ణా జిల్లాల మాజీఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో నేషనల్ ఏపీజే అబ్దుల్ కలాం 2025 అవార్డు ప్రధాన ఉత్సవ సభలో లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవార్డు ప్రధాన ఉత్సవ సభ లో లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగం తో పాటుగా సుమారు 15 సంవత్సరాల పాటు జర్నలిస్టుగా పనిచేసిన సురేష్ సేవలు మరువలేనివి అన్నారు. సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ రానున్న కాలంలో సురేష్ మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. జన విజ్ఞాన వేదిక ప్రెసిడెంట్ వి లక్ష్మణ రెడ్డి ఎస్ పి ఎల్ టి ఓ టీచర్స్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రెసిడెంట్ పి నాగయ్య అప్సమ, వైస్ ప్రెసిడెంట్ మస్తాన్రావు ,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాటూరి వెంకటేశ్వరరావు, అప్స స్టేట్ ట్రెజరర్ చెరుకూరి శ్రీహరి, ఏసీ లా కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ రాణి, శ్రీ అమృత వర్షిని పలువురు శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పివి సురేష్ లక్ష్మి దంపతులను దిశాలు వాళ్ళు పూలమాలలు మెమొంటోళు తో ఘనంగా సత్కరించారు .

# సబితా ఇంద్రారెడ్డి చేతులమీదుగా ఫంక్షన్ హాల్‌కు ప్రారంభం.



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరు రెవెన్యూ పరిధిలో కొత్తగా నిర్మించిన కాకి కుమార్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కాకి కుమార్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధన్వాడ మండలం ఎంపీడీవోగా మహమ్మద్ అఫ్జల్ బాధ్యతల స్వీకరణ



**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 27 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలం ఎంపీడీవో గా మహమ్మద్ అఫ్జల్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్చార్జిగా ఎంపిటిఓ గా కొనసాగుతున్న వెంకటేశ్వర్ రెడ్డి కొనసాగారు. పట్టి స్థానంలో ధన్వాడ మండల ఎంపీడీవో గా మహమ్మద్ అబ్దుల్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో శాలువలు పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం సూపర్డెంట్ వెంకటేశ్వర రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలి

### గ్రామాలలో ఉన్న ప్రజలకు సూచిస్తున్న డీపీవో



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** తుఫాను తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనాలు ఉన్నందున పూరి గృహాలలో నివసిస్తున్న వారు ముందుగానే పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి కేఎల్ ప్రభాకర్ రావు చెప్పారు. సోమవారం గణపవరం పంచాయతీ పరిధిలోని బాపూజీ కాలనీలో పర్యటించి స్థానికులను తుఫాను ప్రభావం పై అప్రమత్తం చేశారు. అదేవిధంగా కర్లపాలెం మండలంలో ఉన్న 20 గ్రామాలలో ప్రతి గ్రామాలలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అప్రమత్తం చేశామన్నారు అత్య ఔషధం పరిస్థితిలో తప్ప బయటికి ఎవరు రావద్దని ప్రజలకి సూచించారు. కర్లపాలెం మండల అభివృద్ధి అధికారి అద్దూరి శ్రీనివాసరావు, సెక్రెటరీ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** స్థానిక బస్టాండ్ లో ఓ మహిళ మరణించడంతో పంచాయతీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు లక్ష్మీదేవి 55 అనే మహిళ గత ఐదు సంవత్సరాలుగా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తోంది ఈ క్రమంలో ఆమె అనారోగ్యం పాలు కావడంతో స్థానిక ఆర్టిసి బస్టాండ్ లో తలదాచుకుంటూ ఉండేది ఈ క్రమంలో సోమవారం ఉదయం బస్టాండ్ లోనే మృతి చెందింది గుర్తించిన చుట్టుపక్కల వారు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ వీఆర్వో విఆర్ఓ విజయ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పుత్తూరు అటవీ పరిధిలో ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా పుత్తూరు అటవీ ప్రాంతం లోని నారాయణవనం వద్ద 19ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఎఆర్ఎస్ఐ ఎన్.ఈశ్వర్ రెడ్డి టీమ్ ఆదివారం కైలాసకోన నుంచి కూంబింగ్ చేపట్టింది. వీరు పుత్తూరు అటవీ పరిధిలోని నారాయణవనం సమీపంలోని సింగారకోన రోడ్డు కన్నికలమ్మ ఆలయం సమీపం వద్దకు చేరుకోగా, అక్కడ ఇద్దరు వ్యక్తులు కనిపించారు. టాస్క్ ఫోర్సు పోలీసులను చూసిన వారు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంబడించి చుట్టుముట్టారు. ఆ పరిసర ప్రాంతాల్లో పరిశీలించగా, 19ఎర్రచందనం దుంగలు కనిపించాయి. వాటిని స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని స్థానికులుగా



గుర్తించారు. వారిని, దుంగలతో పాటు తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, ఎసీఎఫ్ శ్రీనివాస్ లు విచారించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేముల లక్ష్మీపతి లక్ష్మీదేవి మెరిట్ అవార్డు ఫౌండేషన్ కోరుట్ల వారు ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) కు సంబంధించిన స్టడీ మెటీరియల్ను విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.ఆనంద్, ఎన్.ఎం.ఎం.ఎస్ పాఠశాల ఇన్చార్జ్ ఎక్కలదేవి బాలాజీ గంగాధర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 48 వేల రూపాయల స్కాలర్షిప్ అందుతుందని తెలియజేశారు.

# డిగ్రీ ఫీజు గడువును పెంచాలి

## ఎపీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట్(రేగుంట ప్రసాద్) అక్టోబర్ 27:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువును పెంచాలని పీ డీ ఎస్ యూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఫీజుల చెల్లింపు గడువు సోమవారంతో ముగించడంతో మిగతా విద్యార్థులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. బడుగు, బలహీన, వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని, కాబట్టి తక్షణమే డిగ్రీ విద్యార్థుల ఫీజుల తేదీల గడువును పొడిగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్తీక్,అజయ్, ఆంజనేయులు, విజయ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సీసీ కెమెరాలు

## మాతంగి అనిల్ ను అభినందించిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్ నిర్వాహకుడు మాతంగి అనిల్ మాట్లాడుతూ రైతుల భద్రత కొరకు ధాన్యం కుప్పల వద్ద ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పర్యవేక్షణ జరుగుతుంది. అలాగే, కొనుగోలు సమయంలో సీరియల్ నంబర్లలో లేదా తూకం ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా వ్యవస్థ అమల్లోకి తీసుకువచ్చామని అన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే ధాన్యం కొనుగోలు కార్యక్రమం జరుగుతుంది. రైతుల విశ్వాసం, పారదర్శకత మా ప్రధాన లక్ష్యం అని .వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మాతంగి అనిల్ అన్నారు.

# వీధి కుక్కల బారి నుండి రక్షించండి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో గత కొన్ని నెలలుగా వీధి కుక్కలు సంఖ్య ఎక్కువైపోయింది. ఆవి రాత్రి పగలు తేడా లేకుండా వీధులలో తిరుగుతూ చిన్నపిల్లలను, పెద్దలను కరుస్తున్నాయి ప్రజలు కుక్క కాట్ల వల్ల గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సందర్భాలు ఉన్నాయి, భయంతో, ఆరోగ్య సమస్యలు,ఎదుర్కొంటున్నారు పిల్లలను స్కూల్ కు పంపడానికీ తల్లి తండ్రులు భయపడుతున్నారు.ప్రజలకు భద్రత కల్పించాలని,వీధి కుక్కలను మండల ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని పంచాయతీ కార్యదర్శి ,వెటర్నరీ సహకారంతో వాటికి టీకాలు వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకున్నారు

# బీసీ రిజర్వేషన్ల మహా ధర్నాను విజయవంతం చేయండి



- ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల
- రిజర్వేషన్లు సాధించడంలో బీఎస్పీ కీలకపాత్ర!
- నాడు బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త ఉద్యమం చేసిన బీజేపీ
- బీసీలకు అధికారం బీఎస్పీ తోనే సాధ్యం!
- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్....

**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 27 :** 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర నవంబర్ ఒకటో తేదీన బీఎస్పీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ కోరారు.సోమవారం మక్తల్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ రిజర్వేషన్ ధర్నా వాల్ పోస్టర్ విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు బీసీ రిజర్వేషన్ కొరకు బీఎస్పీ పోరాటం చేయడంతోనే 27శాతం రిజర్వేషన్లు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. నాడు బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా బీజేపీ పార్టీ దేశ వ్యాప్త ఉద్యమం చేసి నేడు బీసీల ఓట్ల కోసం డ్రామాలాడుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తలేదని,కేవలం బీసీ కులాలను ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారం చెలా యిస్తుందన్నారు. బీసీలకు రాజ్యాధికార బీఎస్పీ ద్వారానే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసి మెంబర్ జుట్ల నరేందర్,జిల్లా ఇంచార్జ్ గువ్వల తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు కేవీ నరసింహ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య,,ప్రధాన కార్యాదర్శి మల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్,బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ టెంపుల్ నూతన పాలకవర్గం

- ఆలయ కమిటీలోనూ అన్ని వర్గాలకు అవకాశం: కెఎల్ఆర్
- కొలువుదీరిన రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ గుడి పాలక వర్గం
- ఆలయ విశిష్టత, అభివృద్ధి పెరిగేలా చూడాలి: కిచ్చెన్న

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల ఎల్లమ్మ తల్లి ఆలయంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ...సామాజిక ధృక్పథంతో అన్ని వర్గాల వారికి ఆలయ కమిటీలో ప్రాధాన్యత కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయ కమిటీ పాలకవర్గం ఇవాళ కొలువుదీరింది.గుడి శాశ్వత ఛైర్మన్ రెడ్డిగళ్ల రత్నం సహా ఆరుగురు కమిటి సభ్యులు గొనేమోని బాలరాజ్, తొండేటి గోవర్ధన్ రెడ్డి, పటోళ్ల అర్జున్, ఎరుకల శ్రీలత, మద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కొటగళ్ల పల్లవి బాధ్యతలు స్వీకరించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఎల్ఆర్... పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయానికి మంచి పేరు, అభివృద్ధి, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిజాయితీ, దైవభక్తితో పని చేసి ప్రతీ భక్తుడికి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కలిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ రావు, దేవాదాయశాఖ అధికారి ప్రణీత్ సహా డైరెక్టర్ల కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.

# కాంగ్రెస్ నేతల చిత్రపటాలకు పాలాభిషేకం



- యుఐడిఎఫ్ పథకంలో భాగంగా 18 కొట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు
- పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన..

**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మున్సిపాలిటీకి యుఐడిఎఫ్ పథకంలో భాగంగా 18 కొట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల సోమవారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ లోనే 33 వార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిధులను వార్డుల అభివృద్ధి కోసం వినియోగించాలని, అధికారులను కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, ఎలిశెట్టి భూమారెడ్డి, రిజ్వాన్ పాషా, జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు మధు, బలిజ రాజిరెడ్డి, బద్ది మురళి, ఏఆర్ అక్బర్,లక్ష్మణ్, వసీం, నర్సయ్య, లక్ష్మణ్, వాసిద్, తెడ్డు విజయ్, రాజు, శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, కటుకం దివాకర్, అశోక్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
28 అక్టోబర్ 2025


# ఆదమరిస్తే అంతే..ప్రాణాలు గాలిలో కలవాల్సిందే

- ప్రమాదకరంగా రోడ్ మధ్యలో గుంట..
- పట్టించుకొని ఆర్ అండ్ బి అధికారులు..

**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 25 :** రోడ్ మధ్యలో పెద్ద గుంట ఏర్పడి ప్రమాదకరంగా మారి నెలలు గడుస్తున్నాయి .. అయిన కనీసం ఆర్ అండ్ బి అధికారులు గుంతను పూడ్చే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.. వారి నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది.. ఇక వివరాల్లోకి వెళితే.. కూసుమంచి మండలం నాయకన్ గూడెం నుండి కోదాడ వెళ్ళే రహదారిపై భగవత్ వీడు తండా గ్రామ వద్ద రోడ్ పై పెద్ద గుంత పడింది.. ఈ గుంత దగ్గరకు రాగానే వాహన దారులు ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేస్తూ ప్రమాద భారిన పడుతున్నారు.. అంత పెద్ద గుంత రోడ్ మధ్యలో ఉండడంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందులు కలగడమే కాకుండా రాత్రి వేళలో గుంత కనపడక ఇబ్బందులు పడుతున్నారు.. ఇటీవల గుంత వలన ప్రమాద భారిన పడి ప్రాణాపాయం నుండి బయటపడ్డ ఘటనలు చోటుచేసుకున్నాయి.. ఎప్పటికపుడు రోడ్లను పరిశీలించి దెబ్బతిన్న , గుంతలు పడ్డ రోడ్లను సరిచేయకపోవడంతో మృత్యు దారులుగా మారాయి..



వెంటనే గుంతలను పూడ్చి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

# మాజీ మంత్రి అరెస్ట్ ను ఖండించిన బీ.ఆర్.ఎస్ మండల నాయకులు




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాలును స్వీకరించి హైదరాబాద్ లోని 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న మాజీ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినందుకు గొల్లపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా కండించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి పై చర్చకు రమ్మని రాకుండా తప్పించుకుందే కాకుండా పోలీసులతో నిర్బందించడం ఎంతవరకు సమాజసమో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాము. బీ.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో చేసిన అభివృద్ధి పై ఏమి మాట్లాడాలో ఎలా మాట్లాడాలో కూడా తెలియక చర్చకు రాలేదు అనే విషయం తెలంగాణ ప్రజలకు మరియు ముఖ్యంగా ధర్మపురి ప్రజలకు కూడా అర్థమవుతుంది. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేయడం కాదు చేసిన సవాల్ ను నిలబట్టుకోనే దైర్యం ఉండాలని మాట్లాడినారు. నక్క శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సర్కారు కాకుండా సర్కాసు నడిచేలా ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు.ప్రభుత్వం పనులు చేయాల్సింది పోయి కమిషన్ ల కోసం మంత్రులు కొట్టుకునే స్థాయికి వచ్చిందన్నారు. సంక్షేమ శాఖ మంత్రి సవాల్ విసిరి స్వీకరించి వచ్చిన తరువాత తోక ముడిచారు అన్నారు.మీరు చేసే సర్కాసు తో ప్రజలు విసిగిపోయారు అన్నారు. జూబ్లీ హిల్స్ లో మీకు తగిన గుణపాఠం చెబుతారు అన్నారు నల్ల శ్యామ్ మాట్లాడుతూ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం యొక్క అభివృద్ధి మీద చర్చ కి సిద్ధమా అని సవాల్ విసిరి, సవాల్ స్వీకరించిన తరువాత వచ్చిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ అరెస్ట్ చెపించడం అప్రజాస్వామికం అన్నారు.మీ ప్రభుత్వం లో ఎం జరిగిందో చర్చ కి రాకుండా అరెస్టు చేయడం మీ యొక్క అసమర్థ పాలన కి అద్దం పడుతుంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుగుతున్న పరిణామాలు అన్ని గమనిస్తున్నారు అన్నారు.గోస్కుల రాజన్న మాట్లాడుతూ బి అర్ ఎస్ హాయం లో జరిగిన అభివృద్ధి తట్టుకోలేక అధికారం లోకి వచ్చిన తరువాత కూడా పాలన చేయకుండా ప్రతిపక్షం మీద నెపలు వేస్తూ కాలం వెల్లదిస్తున్నారు అన్నారు.ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావస్తున్న తట్టెడు మట్టి కూడా పోయని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు.సవాల్ వేసే ముందు ఆలోచించుకొని వేయాలి అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య,బి.ఆర్.ఎస్ పార్టీ మండల కో–ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగరెడ్డి, గొల్లపల్లి మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్,మాజీ సర్పంచులు నల్ల శ్యామ్, సిద్దంకి మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ గోలి లక్ష్మీ గంగరెడ్డి, గోస్కుల రాజన్న, గోవిందుల లావణ్య జల్పతి, బొల్లం గంగరాజాం, బీసీ మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్,విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు ఆవరి చందు,మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్,కార్మిక శాఖ అధ్యక్షులు సామల వీరస్వామి బీ.ఆర్.ఎస్ మీడియా సెల్ అధ్యక్షులు కోమల్ల జలందర్,యూత్ మండల ఉపాధ్యక్షులు కూన రాజేందర్ నాయకులు కనుకుట్ల లింగరెడ్డి, కలకోట సత్యం,ఎరవేనీ కన్ను, పుట్టపాక సత్యం,తాండ్ర కిరణ్,ధావుల రాకేష్,గంగారెడ్డి, ముదాం రమేష్, బాపన్న తదితరులు పాల్గొన్నారు

# లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తాం

- 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం బాధాకరం ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా రావుగళ్ళ,బాబు మాదిగ
- చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు ?
- విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులు చేస్తే వారికి చట్టాలు వర్తించవా..?
- మందకృష్ణ మాదిగ




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27 :** సిజే పై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ చేపట్టే ఈఆత్మగౌరవ ర్యాలీకి దళితులతో పాటుగా న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున తరలి రండి.– ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు..? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. శంషాబాద్ నందు గల టౌన్ స్పేర్స్ స్టే హోటల్ నందు మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ " సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 20 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జి ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? తను దళితుడు కాబట్టే స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు కూడా మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. హర్యానాలో ఒక లాయర్కు జడ్జికి వాగ్వివాదం జరిగితే జడ్జిని అమర్యాదగా మాట్లాడినందుకే అతనిపై సుమోటో కేసు పెట్టి చర్యలు తీసుకుంటున్నప్పుడు, ఇక్కడ సీజే మీద బూటుతో దాడుచేసిన కూడా కేసులు, అరెస్టులు లేవని గుర్తుచేశారు. దేశ ప్రధాని కాంచి మొదలుకుంటే, ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్ర నేతలు, దేశవ్యాప్తంగా దాడి ఘటనను ఖండించారని, ఈ ఘటన అనాగరికమైనది ఐనా అరెస్టులు, చట్టపరమైన కేసులు లేవని, దీనికి కారణం సీజె దళితుడు కావడమేనని మండిపడ్డారు. దాడిని ఖండించిన వాళ్లు కండన వరకే పరిమితమై అరెస్టుకు, కేసులు పెట్టాలని డిమాండ్ చేయకపోవడం ఆంతర్యం ఏమిటని..? ఈ ద్వంద్వ విధానాలతో దళితుల అస్తిత్వము ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని అన్నారు. విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులకు దిగితే చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు. అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన, న్యాయ వ్యవస్థ మీద, రాజ్యాంగ స్ఫూర్తి మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు. అందుకే గవాయి పై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ గారిపైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 20 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి. నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు. చీఫ్ జస్టిస్ గవాయి గారిపై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.నవంబర్ 1న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కకు ఉన్న గల పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన మహా ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళఎమ్మెస్ పి నరసింహ మాదిగ, ఎమ్మెస్ పి శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకరరావు మాదిగ,రత్నం మాదిగ, బక్కని రవి మాదిగ, ఎర్ర కృష్ణమాదిగ, రాంచందర్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ,గణేష్ మాదిగ, శంషాబాద్ అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ, ఆనంద్ మాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, సురేష్ మాదిగ,ప్రవీణ్ మాదిగ, రాజు మాదిగ,నిఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఓంప్రకాష్ మృతికి నివాళి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** సీనియర్ జర్నలిస్ట్ ఓంప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డిలు సోమవారం తిరుపతి ఎన్జీవోకాలనీలోని ఓంప్రకాష్ నివాసానికి వెళ్లి ఆయన మృతికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళుర్పించిన వారిలో పార్టీ నగర అధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీరేంద్ర వర్మ, కార్పొరేటర్ లడ్డూ భాస్కర్, కోటి ఉన్నారు.

# రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ? పోలీసులకే రక్షణ లేదు

**రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27:**రాష్ట్రంలో ఏం జరుగుతుంది. రక్షణ కల్పించాల్సిన రక్షక బట్టలకే రక్షణ లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి. డీసీపీ పై కత్తితో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, దాడికి యత్నం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించి రాష్ట్రంలో చెలరేగిపోతున్న రౌడీ మూకలను వెంటనే అదుపులోకి తీసుకొని వారిపై కఠిన శిక్ష విధించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం ముఖ్యంగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ రోజురోజుకు క్షీణించిపోతుంది, హోం శాఖ మంత్రి నియమించి రాష్ట్రంలో శాంతిభద్రతలను విఘాతం కలగకుండా చూడాలండి రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఇలానే జరిగితే సామాన్య ప్రజలు తిరుగుబాటు చేయాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నాం మొన్నటికి మొన్న కానిస్టేబుల్ నిన్నటికి నిన్న గోరక్షకుని పై, ఈరోజు డీసీపీ పై ఇవన్నీ చూస్తూ ఉంటే ప్రభుత్వ వైఫల్యాన్ని క్షుణ్ణంగా ప్రజలకు అర్థమవుతుంది.

# అన్నవరం సత్యదేవుని ఆశీస్సులు పొందిన ...

**గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు, శేకర్ యాదవ్ దంపతులు & పాపాని కృష్ణ దంపతులు**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంరావుల శేషగిరి అన్నవరం సత్యదేవుని సన్నిధిలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు,బీజేపీ నాయకులు శేకర్ యాదవ్ దంపతులు,పాపాని కృష్ణ దంపతులు

# అమరుల సంస్కరణ దినోత్సవం గా క్యాండిల్ ర్యాలీ



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి అక్టోబర్ 27 :**కొమురం భీం జిల్లాలో బెజ్జూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు ఎస్సై సర్తాజ్ పాషా తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, స్థానిక యువకులు, మండల కేంద్ర వ్యాపారులు, పలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తు

**అర్హత గల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి**

**-సబ్ కాలెక్టర్ నారాయణ్ అమిత్**




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి (జనరల్), అడవిదేవులపల్లి మండలం లోని బాలెంపల్లి (బిసి జనరల్)లల్లో ప్రభుత్వ చౌకధరల దుకాణంకు అర్హత గల లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివారాలకు సమీప తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# మాదాసు వెంకన్నకు నివాళు లర్పించిన బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 27 :** కూసుమంచి మండల కేంద్రం ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ సోదరుడు మాదాసు వెంకన్న (60) . అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మరణించాడు.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంకన్న పార్థీవ దేహానికి సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.. నివాళు లర్పించిన వారిలో మాజీ సిడిసి చైర్మన్ జూకూరి గోపాల్ రావు , కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి , ఎండీ ఖలీం ,చాట్ల పరశురాం తదితరులు ఉన్నారు..

# బిఎల్ఆర్ బ్రదర్స్...ఆధ్వర్యంలో స్వాములకు అన్నప్రసాద వితరణ






**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నప్రసాధ వితరణ కార్యక్రమంలో సోమవారం 6వ రోజు దాదాపు 2 వేల 500 ల మంది అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివ స్వామి మాలధారణ చేసిన స్వాములు అన్నప్రసాధ వితరణ స్వీకరించారు.

ఈ సందర్భంగా బిఎల్ఆర్ బ్రదర్స్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మాలధారణ చేసిన స్వాములకు రాష్టంలో ఎక్కడ లేని విధంగా వేలాదిమందికి 41 రోజులు అన్న ప్రసాధ వితరణ చేస్తున్న అన్న దాత శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే స్వాములు అందరూ 41 రోజులు నిర్వహిస్తున్న ఈ వినూత్న కార్యక్రమంలో పాల్గొని, అన్న ప్రసాధాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ బ్రదర్స్, స్వాములు, ఆలయ కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహకుంట అలుగు ఎత్తు తగ్గించాలి

- మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్,
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ గ్రామస్తుల విజ్ఞప్తి చేసిన మహేశ్వరం నియోజకవర్గం నాయకులు
- మహేశ్వరం నియోజకవర్గం నుండి శంషాబాద్ వెళ్లాలంటే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.. మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 27 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ అధ్యక్షులు యదీష్ మాట్లాడుతూ...శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామ పరిధిలో గల నరసింహకుంట (ఐడి నెంబర్. 2385) వద్ద కొందరు వ్యక్తులు అలుగు ఎత్తు పెంచడంతో, వర్షాకాలంలో ఎఫ్ టి ఎల్ స్థాయిని మించి నీరు నిల్వ అవుతూ, ఔటర్ రింగ్ రోడ్ ( ఔటర్ రింగ్ రోడ్) ఎగ్జిట్ నెంబర్.15 వద్ద నీటి మునక సమస్య ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణ వర్షాలకు కూడా కుంట నిండిపోవడంతో, వరదనీరు రహదారిపై నిలిచి పాదచారులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇది ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని పేర్కొన్నారు.నరసింహకుంట అలుగు ఎత్తును పూర్వస్థితికి తగ్గించి,నీరు సాఫీగా బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండిఏ కమిషనర్ ని గ్రామ-స్థులు సవినయంగా కోరారు.ఈ విజ్ఞప్తిని మాజీ సర్పంచులు మరియుగోల్కొండ దగ్గరలోని ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 15 వద్ద వర్షాల వల్ల గత కొన్ని నెలలుగా నీరు నిలువ ఉండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారి ందనీ..... రాకపోకలకు అంతరాయం కలుగు తుందనీ. వర్షం నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరుగు తున్నాయి అని.. తక్షణమే చర్య తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు టి. యాదేశ్ మరియు రాష్ట్ర యువమోర్చా నాయకులు కుండే వెంకటేష్ కలిసి సమస్య వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బొమ్మ దేవేందర్, మహేందర్ బాబు.... చిన్న గోల్కొండ అనంత, వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రవి,పెద్దగోల్కొండ గ్రామ ప్రజలు సంయుక్తంగా సమర్పించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమైనవి



**సబితా ఇంద్రారెడ్డి**

**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం ఆటో డ్రైవర్లకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గము సోమాజిగూడ డివిజన్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మరియు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆటో డ్రైవర్లకు సంఘీభావంగా ఆటోలో ప్రయాణం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా వారు ఆటో డ్రైవర్లతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు ఏమో కానీ జీవితాలు చీకటి అయ్యాయని,.. ఈ ఎం ఐ లు కట్టలేక, ఇంటిని నడపలేక ఆటో డ్రైవర్ల జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయి అని అన్నారు. రెండేండ్ల కాంగ్రెస్ పరిపాలన లో కుటుంబాలను పోషించుకోలేక 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు వారికీ 5,00,000 ఇస్తామని ప్రభుత్వం అన్నది.. ఇప్పటి వరకు ఒక్కరికి కుడా ఇవ్వలేదు.కాంగ్రె పార్టీ వచ్చాక మా జీవితాలు చాలా దు-ర్భర స్థితిలో ఉన్నాయని ఆటో డ్రైవర్లు అన్నారు అని తెలిపారు. ఆటోలో ప్రయాణం చేస్తూ డ్రైవర్ల కష్టాలు తెలుసుకుంతుంటే కంటికి దుఃఖం వచ్చింది. వారు కుడా దుఃఖంతో వారి బాధలు చెప్పుకున్నారన్నారు.గత కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రోజువారి ఖర్చులు పోను వెయ్యి నుండి 1200 సంపాదించే వారమని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రోజు కనీసం 500 కూడా సంపాదించలేకపోతున్నామని ఆటో డ్రైవర్లు వాపోయారు అని తెలిపారు ఇప్పటికే చాలి చాలని సంపాదన తో ఆటో కార్మికులు ఇబ్బందులు పడుతుంటే చలాన్ల పేరుతొ పోలీసులు ఇబ్బంది పెడుతున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పథకం తీసుకొచ్చింది దానికి మేము వ్యతిరేకం కాదు కానీ ఆ పథకం తీసుకొచ్చినప్పుడు దానివల్ల ఇతర ఏ వర్గమైనా ఇబ్బందులు పడుతుందా లేదా అనేది ఈ ప్రభుత్వం అంచనా వేయలేకపోయింది అని అన్నారు.,.. పర్యావసానముగా ఆటో డ్రైవర్లు వారి రోజువారి జీవితం గడుపుకోలేని దుర్భర స్థితిలోకి వెళ్లిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆటోడ్రైవర్లకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు మరియు ఆటోనగర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు అని తెలియజేస్తూ,..సంవత్సరానికి 12,000 చొప్పున రెండేండ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ లకు 24,000 బాకీ పడ్డది అని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వము మొద్దు నిద్ర వీడి ఆటో డ్రైవర్లకు ఇప్పటివరకు బాకీ పడ్డ 24,000 వెంటనే ఇవ్వాలి అని,. అదేవిదంగాసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో నగర్ నిర్మించాలి అని, చనిపోయిన ఆటో డ్రైవర్లకు 5,00,000 లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.

# డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- జగద్గిరిగుట్ట లోని డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్ప ఉపయోగం ఏమి లేదు
- భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యవర్గ సభ్యులు౨- ప్రవీణ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 :** జగద్గిరిగుట్ట హెచ్.ఎం.టి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.నిత్యం గుట్ట నుండి షాపూర్ వరకు వేలాది వాహనాలు తిరుగుతుంటాయి,అలాగే చుట్టూ పక్కల బస్తీల్లో వేల కుటుంబాలు నివాసముంటున్నాయి.రోజు పలు బస్తుల్లోంచి చెత్త సేకరించిన వాహానాలు ఇక్కడకు వచ్చి చేతను డంప్ చేసే సమయంలో రాంకీ యాజమాన్యం , మున్సిపల్ అధికారుల అశ్రద్ధ వల్ల నిత్యం అక్కడ ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది.అదే విధంగా చేత సేకరణ వాహనదారులు రోడ్లపై చేతను వేసి వెళ్ళడం వల్ల స్థానికంగా విపరీతమైన వాసన , దోమల బెడద వల్ల స్థానిక ప్రజలకు డెంగ్యూ,మలేరియా లాంటి వైరల్ జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు నేడు ప్రజలకు గుదిబండలా మారిందని ప్రజలు వాపోతున్నారు.ఎవరైనా మర్చిపోయి రోడ్డు పైన చెత్త వేస్తే ఫైన్ వేసే అధికారులు ఇప్పుడు చెత్త సేకరణ వాహనాలు రాంగ్ రూట్లో ఆపిన చేతను రోడ్లపై వేసినా ప్రజలకు ఇబ్బందులు కలిగించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దేనికి సంకేతం అని విమర్శించారు.ఇకనైనా అధికారులు, యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



- చిన్నరామాపురం, మూలపల్లి, కొండ్రెడ్డి కండ్రిగ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** గత వారం రోజులుగా ఏనుగుల దాడులతో భయభ్రాంతులకు గురవుతున్న రైతులకు భరోసా కల్పించేందుకు మండలంలోని చిన్న రామాపురం , కొండెరెడ్డి కండ్రిగ గ్రామాల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటించారు మొంథా తుఫాన్ నేపథ్యంలో 4 రోజులు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు చెరువులు, కాలువలు, కుంటలు వద్దకు పిల్లలను పంపించకుండా తల్లితండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు అదేవిధంగా పంట, ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని హార్టికల్చరల్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు మూలపల్లె చెరువు సమీపంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ ఈఓకు సూచనలు ఇచ్చారు గ్రామస్తులు రాత్రి సమయాల్లో బయట తిరగవద్దని, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తూ ఏనుగులను దారి మళ్లించే ప్రయత్నం చేయాలని ఫారెస్ట్ అధికారులకు ఆదేశించారు

# మొంథా" తుఫాను పట్ల ఎలాంటి భయాందోళన అవసరం లేదు

- జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి, అక్టోబర్ 27 :** "మొంథా " తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని. తుఫాను పట్ల భయభ్రాంతులను చేసే పుకార్లను నమ్మకుండా.. ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు సూచించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో "మొంథా"తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాకు కూడా ఉండడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర వాతావరణ విపత్తుల నియంత్రణ శాఖ రెడ్ అలెర్ట్ ను ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ.. పలు హెచ్చరికలను కూడా జారీ చేశారు.

తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..!

ప్రధానంగా పలు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే పుకార్లను నమ్మవద్దు, ప్రశాంతంగా ఉండండి, భయాందోళన అవసరం లేదు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండండి, వాతావరణ హెచ్చరికలు కోసం SMS లను గమనిస్తూ ఉండండి. మీ భద్రత మరియు మనుగడ కోసం అవసరమైన వస్తువులతో "అత్యవసర వస్తు సామగ్రిని" సిద్ధం చేసుకోండి. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళండి. మీ పత్రాలు/సర్టిఫికెట్స్ మరియు విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ కంటైనర్లు/కవర్ లో ఉంచండి. ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి, అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు మరియు గ్యాస్ కనెక్షలను తీసివేయండి. తలుపులు మరియు కిటికీలు మూసి ఉంచండి. మీ ఇల్లు సురక్షితం కాకపోతే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ఆశ్రయం/షెల్టర్ కు చేరుకోండి. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు స్తంభాల కింద ఎప్పుడూ ఉండకండి. పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలివేయండి మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళకండి. అత్యవసర సహాయ సమాచారం నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు తిరుపతి, శ్రీకాళహస్తి,గూడూరు, సూళ్ళూరు పేట ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, తిరుపతి కంట్రోల్ రూమ్ : 0877-2236007 ఆర్డీవో కార్యాలయం, తిరుపతి : 7032157040 ఆర్డీవో కార్యాలయం, శ్రీ కాళహస్తి: 8555003504 ఆర్డీవో కార్యాలయం, గూడూరు : 08624-252807,8500008279 ఆర్డీవో కార్యాలయం, సూళ్ళూరుపేట : 08623295345 అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు : 112, 1070, 1800 425 0101 లకు కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

- అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నర్సంపేటలో రక్తదాన శిబిరం
- రక్తదానం.. ప్రాణదానమే... ఎస్సై వి.గోవర్ధన్



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 27 :** పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని నర్సంపేట డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎస్సై గోవర్ధన్ ఆధ్వర్యంలో నల్లబెల్లి కలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొమ్మురాజు, నల్లబెల్లి మండల ఆటో యూనియన్ అధ్యక్షులు రెడ్డి ప్రశాంత్, యూనియన్ సభ్యులు విద్యార్థులు, దాదాపు 20 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వి. గోవర్ధన్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి కాపాడడానికి ఈ రక్త ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. రక్తహీనత వల్ల ప్రమాదాల వల్ల గర్భిణీ స్త్రీలకు తగిన రక్తం లేక ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంది కాబట్టి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. ఈ సందర్భంగా కలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొమ్మురాజు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సందర్భంగా ఈరోజు రక్తదానం ఇవ్వడం నాకు ఎంతో చాలా సంతోషంగా ఉంది. మోటార్ బైకులపై ప్రయాణించేటప్పుడు పరిమిత వేగంతో ప్రయాణించాలంటు అతివేగంతో మోటార్ సైకిల్ నడిపి కన్నవారికి కన్నీటి వేదను మిగిల్చవద్దన్నారు. అవసరమైన వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సాయి రమణ, ఎస్సై వి. గోవర్ధన్, హెూంగార్డ్ రమేష్, నల్లబెల్లి మండలం కలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొమ్మురాజు, నల్లబెల్లి మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు రెడ్డి ప్రశాంత్, యూనియన్ సభ్యులు పల్లికొండ రవి, శ్రీను, సారంగం, శ్రీనివాస్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అరెస్టు అక్రమం



అరెస్ట్ ను ఖండించిన బుగ్గారం బిఆర్ఎస్ మండల నాయకులు

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బుగ్గారం మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి అర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం యొక్క అభివృద్ధి మీద చర్చ కి సిద్ధమా అని సవాల్ విసిరి, సవాల్ స్వీకరించిన తరువాత వచ్చిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ అరెస్ట్ చెపించడం అప్రజాస్వామికం అన్నారు. మీ ప్రభుత్వం లో ఎం జరిగిందో చర్చ కి రాకుండా అరెస్టు చేయడం మీ యొక్క అసమర్థ పాలన కి అద్దం పడుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుగుతున్న పరిణామాలు అన్ని గమనిస్తున్నారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో సర్కారు కాకుండా సర్కాసు నడిచేలా ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు. ప్రభుత్వం పనులు చేయాల్సింది పోయి కమిషన్ ల కోసం మంత్రులు కొట్టుకునే స్థాయికి వచ్చిందన్నారు. సంక్షేమ శాఖ మంత్రి సవాల్ విసిరి స్వీకరించి వచ్చిన తరువాత తోక ముడిచారు అన్నారు. మీరు చేసే సర్కాసు తో ప్రజలు విసిగిపోయారు అన్నారు. జూబ్లీ హిల్స్ లో మీకు తగిన గుణపాఠం చెబుతారు అన్నారు బిఅర్ఎస్ హయం లో జరిగిన అభివృద్ధి తట్టుకోలేక అధికారం లోకి వచ్చిన తరువాత కూడా పాలన చేయకుండా ప్రతిపక్షం మీద నెపలు వేస్తూ కాలం వెల్లదిస్తున్నారు అన్నారు. ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావస్తున్న తట్టెడు మట్టి కూడా పోయని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. సవాల్ వేసే ముందు ఆలోచించుకొని వేయాలి అని అన్నారు కార్యక్రమం లో బిఅర్ఎస్ పార్టీ బుగ్గారం మండల తాజా మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు మండల నాయకులు పాల్గొన్నారు

# కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా లోకేశ్ సేవలు ప్రశంసనీయం

- 78 మంది లబ్ధిదారులకు రూ. 45 లక్షల విలువైన చెక్కులను పంపిణీ
- మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేశ్ సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అద్దంకి నియోజ కవర్గంలోని జే పంగులూరు మండలం ముప్పవరం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. మొత్తం 78 మంది లబ్ధిదారులకు రూ. 45 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ముగ్గురు పార్టీ కార్యకర్తల కుటుంబాలకు కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి ప్రమాద బీమా చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం పట్ల పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. "పార్టీ విజయాలు, నాయకుల ప్రగతికి కార్యకర్తలే పునాది. అందుకే వారి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుంది," అని మంత్రి అన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని, ఇది పార్టీ కార్యకర్తల కుటుంబాలు పట్ల పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని రూపొందించి అమలు చేయించిన మంత్రి నారా లోకేశ్ సేవలు ప్రశంసనీయమని రవి కుమార్ తెలిపారు. "లోకేశ్ దూరదృష్టితోనే ఈ నిధి ద్వారా కార్యకర్తల కుటుంబాలు భద్రతను పొందుతున్నాయి. పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండే తీరునే తెలుగుదేశం పార్టీని ప్రత్యేకంగా నిలబెడుతోంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించే పవిత్రమైన ఛట్ పూజ

సందర్భంగా, సూర్యభగవానుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజల జీవితాల్లో వెలుగు, సమృద్ధి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." మాజీ డిప్యూటీ మేయర్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛట్ పూజలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు బొర్రా చందు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్, జార□ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ. ఛట్ పూజను దళ ఛట్, ఛతి, సూర్య షష్ఠి అని కూడా అంటారు. మన ప్రాచీన పండుగల్లో ఛట్ పూజ ఒకటి. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమౌతాయని నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారు. దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ రామ్, వైస్ ప్రెసిడెంట్ లు పవన్, దత్తు, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నర్సింహా, ఉపేందర్, కాలనీ వాసులు జితేంద్ర, శంభు, ఓం ప్రకాష్,దినేష్, రామ్ పర్వేష్, మలేష్, రమేష్, హరీందర్, రవీందర్, సైలేష్, పరమేశ్వర్, మనోజ్, ఆయుష్,పూర్ణ, మధు, శ్రీనివాస్, ఆనంద్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్య



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 27 :** కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన కొక్కిరేణి ఎర్రయ్య (30) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.. గత 15 ఏళ్ల క్రితం హుజూర్ నగర్ మండలం కాలవపల్లి గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగింది.. వివాహ అనంతరం ఎర్రయ్య అత్తగారింటికి వెళ్లి అక్కడే కాపురం పెట్టాడు.. ఈ క్రమంలో వారి దాంపత్యానికి ఇద్దరు పిల్లలు పుట్టారు.. ఇటీవల వారం రోజుల క్రితం భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో మనస్తాపం చెందిన ఎర్రయ్య తన సొంత ఊరు నరసింహులగూడెం కి వచ్చాడు. సోమవారం ఇంట్లో ఎవరి లేని సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.. కుటుంబ సభ్యుల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

# పేకాటరాయులపై కేసు నమోదు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 27 :** పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు... మండలంలోని గూబలవారి పల్లి గ్రామంలో డంపింగ్ యార్డ్ వెనకాల పేకాట ఆడుతున్నట్టు సమాచారం వచ్చింది. వెంటనే పి.ఎస్.ఐ మణికంఠేశ్వర్ రెడ్డి, సిబ్బందితో తరలి వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5,050 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# చెదరని అభిమానం పొంగులేటి సొంతం

- అపర దానకర్ణుడు పొంగులేటి..
- తనవారి కోసం ఎంత దూరమైన వెళ్ళే స్వభావం..
- రాజకీయం కన్నా మానవత్వంతో నిండిన మనసు..





**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 27 :** "ఈ పేరు చాలా ఏళ్ళు యాది ఉంటుంది " ఈ సినిమా డైలాగు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోసమే రాసినట్టు ఉన్నాడు రచయిత.. అవును ఖమ్మం జిల్లా రాజకీయాల్లో చెదరని అభిమానం పొంగులేటి సొంతం.. రాజకీయాల్లో తొలి అడుగు నుండి నేటి వరకు ప్రజల ఆశీర్వాదంతో ప్రారంభించిన ఘనత పొంగులేటిది.. ఇంతటి అభిమాన ఘనం ఉన్న నాయకుడు మరొకరు లేరంటే అతిశయోక్తి కాదు.. రాజకీయాల్లో అడుగు పెట్టిన మొదలు తన సహాయక గుణంతో ప్రజల మన్ననలు పొందాడు.. తెలంగాణ సెంటిమెంట్ ఉధృతంగా ఉన్న సమయంలోనే వైఎస్సార్ సీపీ నుండి పోటీ చేసి ఖమ్మం జిల్లా ఎంపీ గా పోటీ చేసి ఘన విజయం సాధించిన ఘనత ఆయన సొంతం.. ఆ నాడు రాజకీయ పరిణామాలు ,తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ పార్టీ నుండి బయటకు వచ్చి బిఆర్ఎస్ (నాడు తెరాస) చేరాడు.. అనంతర పరిణామాల నేపథ్యంలో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నాటి అధికార పార్టీ పొంగులేటి కి సీటు ఇవ్వకుండా అవమానించింది అయిన పార్టీ నుండి బయటకు రాకుండా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించారు.. ఐన 2023 ఎన్నికల ముందు మంత్రి పొంగులేటికి బిఆర్ఎస్ సీటు ఇచ్చే పరిస్థితి కనబడకపోవడంతో , అభిమానుల కోరిక మేరకు పార్టీ మారి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ క్రమంలో జరిగిన 2023 తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించారు.. నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు..

### పుట్టినరోజు వేడుకలకు అభిమానులు సమాయత్తం..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు అక్టోబర్ 28 నీ పురస్కరించుకుని నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు ఆయన పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున సన్నద్ధం అవుతున్నారు.. ఆయన పుట్టినరోజు సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున వేడుకలకు సిద్ధం అయ్యారు..

### కూసుమంచిలో పరుగు తీస్తున్న అభివృద్ధి..

పాలేరు నియోజకవర్గంలో గతంలో కన్నా అభివృద్ధి పరుగులు పెడుతుంది.. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు , బిటీ రోడ్లకు నిధులు మంజూరు చేయిస్తూ అభివృద్ధి బాటలు వేస్తున్నారు.. అంతేనా ఒకనాడు అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలు నేడు మంత్రి పొంగిలేటి చొరవతో అభివృద్ధి పుంతలు తోక్కుతున్నాయి.. కూసుమంచి మండలంలో ప్రతి గ్రామంలో ఈ రెండేళ్ల కాలంలోనే 2023 - 24 లో 8కోట్ల రూపాయలు ,2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో 5.91 కోట్ల నిధులతో గ్రామాలలో సీసీ రోడ్లు , వేయించిన ఘనత ఆయన సొంతం.. అలాగే 89 కోట్ల రూపాయలతో దాదాపు 75 కిలోమీటర్ల బిటి రోడ్లు వేసి అభివృద్ధి విషయంలో రాజీపడని తత్వాన్ని మంత్రి పొంగిలేటి వద్ద చూడవచ్చు..

### సహాయంలో అపర దానకర్ణుడు

సహాయం చేయడంలో మంత్రి పొంగిలేటి అపర దానకర్ణుడు.. రాజకీయంలో అడుగు పెట్టకముందు నుంచే సహాయ గుణం అలవడిన పొంగిలేటి ఎంపీగా ఉన్న సమయంలోను ఆ తరువాత ఏ పదవి లేకుండా సహాయం చేసిన ఘనత ఆయన సొంతం.. పాలేరు నుండి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగారి చేపట్టిన ఇప్పటికీ ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తూ తన దాన గుణాన్ని కొనసాగిస్తున్నాడు. అందరిలా సహాయం చేసి చెప్పుకోవడం పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి ప్రచారానికి దూరంగానే ఉంటాడు.. ఎన్నో వందల కుటుంబాలకు సహాయం చేయడమే కాకుండా.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా 8 వ తరగతి నుండి 10 తరగతి విద్యార్థినీలకు 180 ఉచిత సైకిల్లు పంపిణీ చేశారు. 1 వ తరగతి నుంచి 5 తరగతి విద్యార్థులకు 1700 మందికి ఉచిత షూలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలో చనిపోయిన 225 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ ఇంటి పెద్ద కొడుకుగా ఉన్నాడు.. తన జీవితం మొత్తం రాజకీయాల్లో ఉన్నా లేకున్నా కష్టాలలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచిన వ్యక్తి మంత్రి పొంగులేటి.. నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నేటి సాక్షి ప్రత్యేక కథనం అందించింది..

# వడ్లూరులో కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం

### ప్రజల భద్రత, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై బెజ్జంకి ఎస్ఐ సౌజన్య అవగాహన



**నేటి సాక్షి, బెజ్జంకి:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బెజ్జంకి ఎస్ఐ బోయిని సౌజన్య శనివారం సిబ్బందితో కలిసి వడ్లూరు గ్రామాన్ని సందర్శించారు.గ్రామ ప్రజలతో మాట్లాడి, పోలీస్ శాఖకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ, ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామ ప్రధాన కూడళ్లలో, ఎంట్రీ%-%ఎగ్జిట్ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నివారణ సులభమవుతుందని పేర్కొన్నారు. గతంలో ఏర్పాటు చేసిన కెమెరాలు పనిచేయకపోవడంతో, వాటిని పునరుద్ధరించేందుకు గ్రామ పెద్దలు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, బ్యాంకు వివరాలు లేదా వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. "సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సలహా ఇచ్చారు.గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్ట వ్యతిరేక చర్యలు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ పోలీసు శాఖ అందుబాటులో ఉంటుందని ఎస్ఐ సౌజన్య భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్రావు, విపిఓ జబ్బర్‌లాల్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ నాంపల్లి శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో దాడి చేసిన కేసు లో నిందితుడి కి ..

### 2 సంవత్సరల జైలు శిక్ష మరియు రూ 4200 /- జరిమాన.

**నేటి సాక్షి జగిత్యాల జగిత్యాల (పూరెళ్ల బాపు) :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని తాటిపల్లి గ్రామంనికి చెందిన మారంపెళ్ళి లక్ష్మణ్ ను మద్యం మత్తులో బెరిగిడి ప్రశాంత్ అనే వ్యక్తి దాడి చేసిన ఘటన నిందితుడి కి 2 సంవత్సరల జైలు శిక్ష మరియు రూ 4200 /- జరిమాన విధిస్తూ Junior Civil Judge Cum JMFC Jagtial శ్రీమతి లావణ్య గారు ఈ రోజు తీర్పు వెలువరించారు.కేసు వివరలోనికి వెళ్తే జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని తాటిపల్లి గ్రామంనికి చెందిన మారంపెళ్ళి లక్ష్మణ్ కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నాడు. తేదీ 13.11.2022 న రాత్రి సుమారు 08:00 గంటల సమయంలో తాటిపల్లి లో గల BC సంఘం భవనానికి వెళ్లి అక్కడ గద్దెమీద కూర్చుని ఉండగా బెరిగిడి ప్రశాంత్ s/o నర్సయ్య, వయస్సు 30 సంవత్సరాలు, తాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి మత్తులో అక్కడికి వచ్చి లక్ష్మణ్ ను తిడుతూ, కుడిచేతితో చెంప మీద కొట్టి, నా మెడ వంచి, వీపు మీద కొట్టడం జరిగినది .అంతేకాక, తన బైక్ తో డీ కొట్టి కిందపడేసి గాయపరచడం జరిగినది. బాధితుడు గాయాలతో పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయగా, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో నిందితుడు బెంగిడి ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష, 4200 జరిమాన విధిస్తూ Junior Civil Judge Cum JMFC Jagtial శ్రీమతి లావణ్య గారు ఈ రోజు తీర్పు వెలువరించారు.

# రైతు బజార్ పరిశుభ్రంగా ఉండాలి...

### రైతులు రోడ్లపై అమ్మకాలు జరుపరాదు

### పొద్దుగాలే రైతు బజార్ ను సందర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** రైతు బజార్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందిని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశించారు. సోమవారం ఉదయాన్నే పట్టణంలోని రైతు బజార్ ను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆకస్మికంగా మార్కెట్ అంతా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్ అంతా పరిశుభ్రంగా ఉండాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. రైతులు మరియు వ్యాపారులతో మాట్లాడి పారిశుద్యం గురించి వారు ఎదురుకుంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులు రోడ్డుపై కాకుండా, తమకు కేటాయించిన షాప్ లలో కూరగాయలు పెట్టుకోవాలి అని సూచించారు. అలాగే ప్రతిరోజు కూరగాయల వ్యర్థాలను తొలగించి, శుభ్రప్రచాలి అని మున్సిపల్ సిబ్బందికి అదేశించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

## నేరాల నియంత్రణకు కఠిన చర్యలు

- కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిశీలన
- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ ఆకస్మిక తనిఖీ
- ప్రజలకు సత్వర న్యాయం-విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి
- ఆధునిక టెక్నాలజీ వినియోగంపై సిబ్బందికి సూచనలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్ సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### ప్రతీ విభాగం సమగ్రంగా తనిఖీ

వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన స్టేషన్‌లోని ప్రతి విభాగాన్ని సమగ్రంగా పరిశీలించారు. రికార్డులు, కేసు ఫైల్స్, లాకప్ గదులు, స్టోర్స్, ఆర్మ్‌రూమ్, జనరల్ డైరీ వరకు పరిశీలిస్తూ పోలీస్ విధానంపై లోతుగా పరిశీలించారు. పెండింగ్ కేసుల పురోగతిని రివ్యూ చేసి విచారణ వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం, విజిబుల్ పోలీసింగ్ కీలకమని అన్నారు. ప్రతి ఫిర్యాదు పట్ల వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం కోసం సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### సూక్ష్మ తనిఖీ - రికార్డులపై దృష్టి

తనిఖీ సందర్భంగా ఎస్పీ.. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించారు. క్రైమ్ రికార్డులు, రిజిస్టర్లు, ఆర్మ్ రూమ్, లాకప్ గదులు వంటి విభాగాల నిర్వహణపై సవివరంగా ఆరా తీశారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో నమోదైన వివరాలను స్వయంగా తనిఖీ చేశారు. ప్రతి ఫిర్యాదు పై రిసిప్ట్ ఇవ్వడం తప్పనిసరి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో 5S విధానాన్ని పాటించి ఫైల్స్ క్రమపద్ధతిలో ఉంచాలని సూచించారు.

### మహిళా భద్రత - విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి

మహిళల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో విజిబుల్ పోలీసింగ్ పాత్ర కీలకమని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విచారణలో నిష్పక్షపాత ధోరణి పాటించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు.

### సిబ్బందికి మార్గదర్శనం - టెక్నాలజీ వినియోగం

పోలీస్ శాఖలో ఆధునిక టెక్నాలజీ వినియోగంపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతాయుత ధోరణి అవసరమని చెప్పారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నా పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### పచ్చదనం-పరిశుభ్రతకు పిలుపు

తనిఖీ అనంతరం ఎస్పీ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి పోలీస్ సిబ్బంది పచ్చదనం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల%-%మెట్‌పల్లి సీఐలు సురేష్, అనిల్‌కుమార్, ఎస్సైలు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్‌కుమార్, రాజు తదితర పోలీసులు పాల్గొన్నారు.

# గాంధీ చౌక్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు పోలీసులు క్యాండిల్ ర్యాలీ

**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)బీ అక్టోబర్ 27:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం రాత్రి పట్టణంలోని గాంధీ చౌక్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు పోలీసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపతి సురేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజల కోసం ప్రాణాలు లెక్క చేయకుండా పని చేయడమే పోలీస్ గొప్పతనమన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ సమాజ హితం కోసం పని చేసి ఎంతోమంది పోలీసులు అమరులయ్యారని వివరించారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర మరువలేనిదన్నారు. నేటి సమాజంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ న్యాయం వైపే నడుస్తుందని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు అమర పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

